




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 3, సెప్టెంబర్ 2025 16 పేజీలు


అనుమతి లేని ఇసుక దందాకి ఎస్పై శ్రీకాంత్ రెడ్డి అడ్డుకట్ట

## ఇసుక అక్రమార్కులపై పోలీసుల ఉక్కుపాదం

ఇసుక రవాణాపై ఇందిరమ్మ ఇళ్ల ఇసుక అక్రమార్కుల కన్ను

పోలీసుల అదుపులో రెండు లారీలు, మూడు జెసిబిలు

అర్ధరాత్రి జంపన్నవాగులో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలనీ ప్రజల ఆరోపణలు

ఏజెన్సీ ప్రాంతం ఇసుక వనరులను అడ్డదారులలో కొల్లగొడుతూ అక్రమార్జనకు రుచి మరిగిన తోడేళ్లు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇసుకను కొట్టేసేందుకు వేసిన పథకం బెడిసికొట్టింది. సమ్మక్క సారలమ్మల గద్దెల సాక్షిగా అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇసుకా సురుల దొంగాటకి తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చెక్ పెట్టారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇసుకపై అక్రమార్కుల కన్ను. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరు చెబుతూ గత కొన్ని నెలలుగా బహిరంగం గానే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఆరోపణలు బహిరంగంగానే వినపడు తున్నాయి.నకిలీ వేబిల్లులు సృష్టించి నాలుగు రోజుల క్రితం పసర అటవీ శాఖ తనిఖీ కార్యాలయం వద్ద అనుమతులు లేకుండా అక్రమ రవాణాకు పాల్పడుతున్న లారీ పట్టుబడిన సంగతి మరవకముందే మేడారం పరిసర ప్రాంతాలలో అర్ధరాత్రి అక్రమ ఇసుక రవాణా దందాకు శ్రీకారం చుట్టిన ఘటనలో మూడు జెసిబిలు, రెండు లారీలు పట్టుబడిన ఘటన జిల్లాలో సంచలనం రేకెత్తించింది.

2వ పేజీలో...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



## అందరికి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

2వ పేజీలో...

మెడికల్ కాలేజ బాయ్స్,గర్ల్స్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రులు

310 పడకల ఆసుపత్రి, క్రిటికల్ కేర్‌లకు శంకుస్థాపనలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించడం కోసం ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు వెళ్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని మెడికల్ కాలేజ హాస్టల్‌ను ఆసుపత్రిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదయ శాఖ మంత్రి కొండ సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్ లతో కలసి ప్రారంభించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి.. చంద్రుపట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరూరు పి. హెచ్. సి. ఆకస్మిక తనిఖీ చేసిన : కలెక్టర్ దివాకర



2వ పేజీలో...

వాజేడు, ప్రభాత వార్త : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

### ఇసుక అక్రమార్కులపై
# పోలీసుల ఉక్కు పాదం

ఇసుక రవాణా పై ఇందిరమ్మ ఇళ్ల ఇసుక అక్రమార్కుల కన్ను

అనుమతి లేని ఇసుక దందాకి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అడ్డుకట్ట

పోలీసుల అదుపులో రెండు లారీలు, మూడు జెసిబిలు

అర్ధరాత్రి జంపన్నవాగులో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలనీ ప్రజల ఆరోపణలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**ఏజెన్సీ ప్రాంతం ఇసుక వనరులను అడ్డదారులలో కొల్లగొడుతూ అక్రమార్జనకు రుచి మరిగిన తోడేళ్లుఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇసుకను కొట్టేసేందుకు వేసిన పథకం బెడిసికొట్టింది. సమ్మక్క సారలమ్మల గద్దెల సాక్షి గా అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇసుకాసురుల దొంగాటకి తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చెక్ పెట్టారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇసుకపై అక్రమార్కుల కన్ను. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరు చెబుతూ గత కొన్ని నెలలుగా బహిరంగం గానే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఆరోపణలు బహిరంగంగానే వినపడుతున్నాయి.నకిలీ వేబిల్లులు సృష్టించి నాలుగు రోజుల క్రితం పసర అటవీ శాఖ తనిఖీ కార్యాలయం వద్ద అనుమతులు లేకుండా అక్రమ రవాణాకు పాల్పడుతున్న లారీ పట్టుబడిన సంగతి మరవకముందే మేడారం పరిసర ప్రాంతాలలో అర్ధరాత్రి అక్రమ ఇసుక రవాణా దందాకు శ్రీకారం చుట్టిన ఘటనలో మూడు జెసిబిలు, రెండు లారీలు పట్టుబడిన ఘటన జిల్లాలో సంచలనం రేకెత్తించింది. విషయం పూర్వాపాలలోకి వెళితే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందించాలని లక్ష్యంతో మేడారం జంపన్నవాగు పరిసర ప్రాంతాలలో ఇసుక లభ్యత ఉన్న దగ్గర నుండి జెసిబిలతో ఇసుక తీసి ఒడ్డున స్టాక్ యార్డ్ పెట్టి డంపింగ్ చేశారు.ఈ ఇసుక రాశులపై అక్రమాకుల కన్ను పడింది.కొందరు వ్యక్తులు జంపన్నవాగులోని ఇసుకను గుర్తుచప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్నారనీ స్థానికంగా అనేక ఆరోపణలు ఉన్నాయి. అనుమతి పేరుతో ఇసుక అక్రమంగా రవాణాకు బీజం..మేడారం,ఊరట్టం,కొత్తూరు,రెడ్డిగూడెం, నార్లాపురం గ్రామాల ఉన్న గిరిజన యువత అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు కళ్ళఎదుటే తరలిపోతున్నాయి. ఈ అక్రమంపై గతంలో స్థానిక పౌరులు ప్రశ్నిస్తే



ఇందిరమ్మ ఇండ్లకని చెప్పినట్లు సమాచారం. మేడారం గ్రామంలోని కొందరు ఈ అక్రమ ఇసుక రవాణాపై దృష్టిపెట్టారు.ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలించకపోతున్నట్టు గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో పసర పోలీస్ సిబ్బంది మేడారం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ గ్రామంలోమేడారంలోని కొత్తూరురేడ్డిగూడెం వంతెన పక్కన జంపన్న వాగులోని ఇందిరమ్మ ఇండ్ల కోసం డంప్ చేసిన ఇసుకను జెసిబి యంత్రాల సహాయంతో లారీలో అక్రమంగా లోడ్ చేసుకొని విషయాన్ని గుర్తించారు.పోలీసుల రాకను పసిగట్టిన ఇద్దరూ వ్యక్తులు, లారీ డ్రైవర్,జెసిబి డ్రైవర్ పారిపోతున్న క్రమంలో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అంధుబాటులో ఉన్న ఇద్దరు పంచుల సమక్షంలో అక్కడ పరిశీలించి చూస్తే లారీ, జెసిబి ఉన్నాయి. ఆ సమయంలో లారీలో కొంత వరకు ఇసుక నింపి ఉంది. ఈ అక్రమ వ్యవహారంలో లారీ నెంబర్ టిజి 22 టి1880, జెసిబి నెం.టిజి 37 3071 గా గుర్తించారు.ఈ వాహనాల డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.లారీ డ్రైవర్ పెద్దమ్మ మోసేస్ (23), అని తెలిపి తాను లారీ ఓనర్ పాలకుర్తి సందీప్, దగ్గర డ్రైవరుగా పని చేస్తున్నాను అని తెలిపి, తన యజమాని ఆదేశాల నిమిత్తం జంపన్నవాగులోని ఇందిరమ్మ ఇండ్ల కోసం డంప్ చేసిన ఇసుకను అక్రమంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, లోడ్ చేసుకుని ఎక్కువ ధరలకీ అమ్ముకోవచ్చన్న దురుద్దేశ్యంతో ఇసుక లోడ్ చేసుకొని రమ్మని చెప్పగా జెసిబి ఓనర్ ఆట్టం రమేశ్(33) సమాచారం ఇవ్వగా అతను జెసిబి డ్రైవర్ గువ్వ రమేష్ తాడ్వాయి మండలంలోనీ డ్రైవర్ తో కలిసి జంపన్నవాగు దగ్గర ఇందిరమ్మ ఇండ్ల కోసం డంప్ చేసిన ఇసుకను అక్రమంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా లారీలోకి లోడ్ చేస్తున్నాము అని నేరం ఒప్పుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడ్డ వాహనాలను పోలీసులు స్వాధీన పరుచుకుని, దర్యాప్తు చేపడుతున్నారు.

## అందరికి వైద్యం
# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-మెడికల్ కాలేజి బాయ్స్,గర్ల్స్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రులు – 310పడకల ఆసుపత్రి, క్రిటికల్ కేర్‌లకు శంకుస్థాపనలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించడం కోసం ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు వెళ్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని మెడికల్ కాలేజి హాస్టల్‌ను ఆసుపత్రిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదయ శాఖ మంత్రి కొండ సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్ లతో కలసి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.

**-ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ**

2022-23 సంవత్సరంలో జిల్లాలో మెడికల్ కాలేజి అకాడమిక్ తరగుతులు ప్రారంభమైయ్యాయన్నారు. 310పడకల ఆసుపత్రిని, క్రిటికల్ కేర్ ఆసుపత్రులకు శంకుస్థాపనలు చేశామన్నారు. గతంలో బిఆర్‌ఎస్ పార్టీ హడావిడిగా కళాశాల ఏర్పాటు కొరకు శంకుస్థాపనలు చేశారన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం, బతుకమ్మ నిమజ్జనానికి బతుకమ్మ ఘాట్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సలహాదారుని కొరగా వారు వెంటనే స్పందించి 2కోట్లతో పనులు చేస్తామని హామి ఇచ్చారు. జిల్లాలోని సీతానాగారం, నారాయణపురం, పంతుల్యతండా గ్రామాలకు ఇప్పటి వరకు పట్టాలు రాలేదని వారికి పట్టాలు ఇప్పించాలని రెవెన్యూ మంత్రిని కోరారు. గిరిజన జిల్లా కావున రైతులు గడ్డిమందు తాగి అనేకమంది మరణిస్తున్నారని ఈ మందుకు సంబందించిన కంపెనీని రద్దు చేయాలని కోరారు.

**-వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ...**

రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. నర్సింగ్ కాలేజిల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందని తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు. ఎన్సిడిని నియంత్రించాలని, అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు. అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్‌గా మారాలని సూచించారు. వైద్యరంగంలో నూతన టెక్నాలజి వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లాకేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..**

ప్రభుత్వం విద్య, వైద్యం కోసం ప్రత్యేక కార్యాచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి సంక్షేమంపై ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాకు 18టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చిలు జరిపి మరింత యూరియా కోటాను సాదించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని తెలిపారు.

**- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ..**

మహబూబాబాద్ జిల్లా గిరిజన జిల్లా అయినందున పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని అందులో భాగంగానే వైద్య, నర్సింగ్ కళాశాలను నిర్మించి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

**-ఎంపి బలరాంనాయక్ మాట్లాడుతూ..**

మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్నారని మెడికల్ కాలేజికి భూములు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని అదేవిధంగా గిరిజనుల భూముల్లో హోంగార్డులు ఉంటున్నారని వారికి వేరే దగ్గర స్థలాన్ని చూపెట్టి గిరిజనుల భూములను గిరిజనులకు ఇప్పించాలన్నారు. మహబూబాబాద్ జిల్లాకు పి.జి కాలేజి మంజూరు చేయాలని, అదేవిధంగా ఎం.ఆర్.ఐ స్కానింగ్ సెంటర్‌ను కూడా తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, ఆర్డివో కృష్ణవేణి, డిఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్, ఎన్‌ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, డియంహెచ్‌వో రవిరాథోడ్, డిపివో విజయనిర్మల, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, సివిల్ సర్జన్ చింత రమేష్, తహశీల్దారు రాజేశ్వర్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ
# పనులను త్వరగా పూర్తి చేయాలి

మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

చంద్రుపట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరూరు పి. హెచ్. సి. ఆకస్మిక తనిఖీ చేసిన : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**వాజేడు, ప్రభాత వార్త**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయ, ఏఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని, ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇల్లు రానివారు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్లను మంజూరు చేయబడునని అన్నారు.అనంతరం చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కట్టెల పొయ్యి మీద వంట చేయవద్దని గ్యాస్ పొయ్యి నీ వినియోగించాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలను తదితర సామాగ్రిని పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించు కొని పరిశుభ్రంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఏ ఒక్క వైద్య ఉద్యోగి నిరక్ష్యం వహించకూడదని లేనియెడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన ప్రణాళికల షెడ్యూల్ను , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ప్రణాళికల ప్రకారము కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతుందని నిరంతరం పర్యవేక్షించాలని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన కావించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి మందు బిల్లులను ఇచ్చి, రెండు రోజులైనా కూడా జ్వరము తగ్గకుండాట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర మందులతో పాటు ఇతర ఔషధాలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను రూములను సందర్శించి రిజిస్టర్ లను రికార్డులను తనిఖీ చేశారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యులనీతో వైద్య సేవలు అందించడంలో ఒత్తిడిని తగ్గించడానికి, ఒక మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి ఓ శ్రీకాంత్, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహీల్, ఆర్ ఐ కుమార స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల కృష్ణ , ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఆరోగ్య కార్యకర్త లు మరియు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# యూరియా కొరత తీర్చాలని దశల వారి ఆందోళన

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత తీర్చాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం నర్సంపేట ఎమ్మార్వో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ ఖాదర్కు నేడు ప్రతినిధి బృందం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం చేస్తున్న



పోరాటాలకు మద్దతుగా సెప్టెంబర్ 2 నుండి 10 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఆందోళన చేయనున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా నేటికీ 5.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారని ఆరోపించారు. చైనా నుండి దిగుమతి కాలేదని ఆపరేషన్ సింధూర్ వల్ల దృష్టి పెట్టలేదని చిలక పలుకులు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా రైతాంగానికి ముఖ్యమైన యూరియా కొరత సమస్య ఎందుకు తెలియదని ప్రశ్నించారు. బాధ్యత మరిచిన బిజెపి పార్టీ యూరియా కొరతపై ఆందోళన చేయటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికల ప్రకారం అవసరమాకు యూరియాను తెప్పించుకోవటంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. తమ లోపాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు ధార లింగయ్య సింగనబోయిన కట్టయ్య, భూక్య లాలు, బానోతూ సమ్మయ్య, మల్లేశం పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్, పాల్గొన్నారు.

# యువత యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

**నెక్కొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణ కేంద్రంలో యువత యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్అండ్బి గెస్ట్ హౌస్ లో



ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పాల్గొన్ని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ ఎస్సై మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ,మండల కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మెట్టు నరసింహారెడ్డి, కొల్లి రామచంద్ర రెడ్డి, యువత యూత్ అధ్యక్షుడు శ్రీరంగం సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్న కాంగ్రెస్

**నెక్కొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నెక్కొండ మండలంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దీంతో పార్టీ శ్రేణులకు పోలీసుల మధ్య తోపులాట నెలకొంది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనిజెటి బిక్షపతి,తాటిపల్లి శివకుమార్, గుంటుక సోమయ్య, బొల్లెబోయిన విరస్వామి,ఈదునూరి యాకయ్య, మాదాసు రవి,లావుడ్య హరికిషన్, ఠాగూరి కిషన్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి అష్టదళ పాదపద్మారాధన పూజ

**చిల్పూర్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :**




చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం నందు మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను 108 బంగారు పద్మాలతో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు-శిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు గణగోని రమేశ్, వేముల వెంకటేశ్వర్లు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సంఘాల మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం

**నెక్కొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండల సమాఖ్య కార్యాలయంలో స్నేహ సంఘాల మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం మండల సమాఖ్య కార్యదర్శి రేణుక అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో కిశోర బాలికల సమస్యలు, వారికి కావాల్సిన రిక్వైర్మెంట్స్ గురించి అదేవిధంగా కిషోర్ బాలికల సమావేశాలలో డిపార్ట్మెంట్ వారిగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. మాదాకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై మహేందర్, డి పి ఎం అనిల్ కుమార్, ఎంఈఓ రవికుమార్, ఏపిఎంలు కిరణ్ కుమార్, ఎంపీ ఓ, ఏపీఓ జాకబ్, రాజు, మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హేమలత, భాగ్య, నజ్మా బేగం, సీసీలు, వివోఏలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# డా.జైన రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

**జనగామ టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డివీధిలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ సమితి మండపంవద్ద మంగళవారం డాక్టర్ జైన సంధ్యారాణి-రమేష్





దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం జైన సంధ్యారాణి- రమేష్ కుమార్తె శృతిక జన్మదినం సందర్భంగా గణనాథునికి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం వారు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో గణనాథుని ఆశీర్వచనాలు పొందిన అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా ప్రతీసంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు రక్షణగా నిలవాల్సిన వాళ్లే తలపోటుగా మారారు

## కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవడం ఖాయం

## రెడ్ కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి

**ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**

కెసిఆర్ కు రక్షణగా నిలవాల్సిన వాళ్లే తలపోటుగా మారడం తెలంగాణ సమాజం, టిఆర్ఎస్ కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకులు, రెడ్కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఆవేదన చెందారు. తన జీవితమంతా తెలంగాణకు దారపోసి తెలంగాణ



రాష్ట్రాన్ని సాధించుకున్న మహా నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు. ఏడుపదుల వయసులో ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కేసీఆర్ చావు కోరుకుంటూ ప్రత్యర్థులు రాక్షసుల వలే వెంటాడుతున్న సమయంలో కవిత ఆరోపణలు సరైనది కాదని, అందుకే ఆమెను బి ఆర్ఎస్ నుండి సస్పెండ్ చేశారని తెలిపారు. నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో మల్లి కేసీఆర్ సీఎం అవడం ఖాయమని, ప్రజల కష్టాలు తీర్చుతారని ఆయన ఆకాంక్షించారు.

# గణపయ్య ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి..

**పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ... ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పవన్ శర్మకు ఘన సన్మానం**



**కాళేశ్వరం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పెంటెవాడలో ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్యను ప్రతిష్ఠించారు ఏదు రోజులపాటు విశేష పూజలు అందుకున్న పెంటెవాడ గణనాథుని వద్ద కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు ముందుగా పవన్ శర్మ ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీర్వచనం తీసు కున్నారు, అనంతరం సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి. పవన్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తొమ్మిది రోజులపాటు విశిష్ట, ప్రత్యేక పూజలందుకొని వాడవాడలో కొలువుదీరే గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలు, యువకులు సుఖశాంతులతో కలకాలం వర్ధిల్లాలని కోరారు, ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పవన్ శర్మకు ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేంగాని అశోక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనియర్ నాయకులు గందేసిరి సత్యనారాయణ, గందె సిరి మధుసూదన్, ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, యువ నాయకులు షేక్ బాబా, లేతకరి రవి, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు..

**కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషా రెడ్డి అంతర్ రాష్ట్ర వంతెన వద్ద పోలీస్, రెవెన్యూ సంయుక్త తనిఖీలు**



**కాళేశ్వరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, యూరియాను తెలంగాణ రాష్ట్రం నుండి కాళేశ్వరం మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా తరలించకుండా కాళేశ్వరం ఎస్ఐ గన్ రెడ్డి తమాషా రెడ్డి, మండల రెవెన్యూ సిబ్బందితో సంయుక్తంగా కాళేశ్వరంలోని ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ బార్డర్ వద్ద తనిఖీలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఎవరైనా యూరియాను తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్రకు తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కాళేశ్వరం ఎస్సై తమాష రెడ్డి తెలియజేశారు.

# మండల ఫోటో గ్రఫీ నూతన కార్యవర్గం ఎన్నిక..



**మహాముత్తారం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త** శ్రీ శాతవాహన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మహాముత్తారం మండల నూతన కార్యవర్గ కమిటీని జయశంకర్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి గులాం పాషా, కార్యవర్గ సభ్యులు బౌతు రాజ్ కుమార్ అధ్వర్యంలో అధ్యక్షులుగా తాళ్లపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎండీ షాజహాన్ , ప్రధాన కార్యదర్శిగా పారిపెల్లి ప్రశాంత్, కోశాధికారిగా గజ్జల నరేష్, కార్యదర్శిగా తాళ్లపల్లి నాగరాజుని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు శ్యామ్, శివ కుమార్, కుమార్, పవన్, దేవేందర్, రాజేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**మహాముత్తారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మహాముత్తారం మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ వీరాభిమాని విజయగిరి రమేష్ పంజా ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి అల్పాహార తీపి పంపకం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేదలకు పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వీరాభిమాని విజయగిరి రమేష్ అలియాస్ పంజా మాట్లాడుతూ..పేద ప్రజల అభ్యున్నతే పవన్ కళ్యాణ్ లక్ష్యమని, సనాతన ధర్మమంటే కేవలం హిందూ మతం కాదు అది మానవత్వమని అది మనందరి ధర్మమని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని,వారి జన్మదినం సందర్భంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని, మండలంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ వీరాభిమాని విజయగిరి రమేష్ అలియాస్ పంజా,, మండల బిజెపి అధ్యక్షులు పూర్ణచందర్, కల్వచర్ల రాజు, డాక్టర్ రఫీ ఉద్దీన్ పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మంథని రోడ్ కాలనీ గణపతి వద్ద ఏకాహం భజన సంకీర్తనపరులకు ఘన సన్మానంగణేష్ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం**



**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మంథని రోడ్డు కాలనీవాసుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద ఏకాహం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మహిళలు, భజన సంకీర్తనలచే గణనాథున్ని ఆలపించి వేడుకున్నారు. అనంతరం భజన సంకీర్తనలు ఆలపించిన భజన మండలి మహిళా గాయకులు, భక్తులైన మద్ది శ్రీదేవి, నీరజ, శోభ, శ్రీ లక్ష్మి చౌదరి, వసంత లక్ష్మి, నిర్మల, లక్ష్మి తదితరులను శాలువాలచే గణనాథుని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానింపజేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా కమిటీ ఆధ్వర్యంలో గణనాధుని వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహింపజేయగా భక్తులు, కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత....

**కాళేశ్వరం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని బస్టాండ్ ప్రాంగణం లో పది రోజుల క్రితం మంచి ర్యాలకు చెందిన బాధితు రాలు తన ఒప్పో సెల్ ఫోనును, పోగొట్టుకున్నారు, వెంటనే కాళేశ్వరం, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ ను బ్లాక్ చేసి మంగళవారం రోజున రికవరీ చేసి బాధితరాలుకు ఎస్సై గన్ రెడ్డి తమాషా రెడ్డి, ఫోనును అప్పగించారు

# కాటారం వార్త

# రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు..

**రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం.. సిపిఐ(ఎంఎల్ )జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**



**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వర్షాకాల సీజన్ లో యూరియా అందించడంలో విఫలమైందని, రైతులు చేలో పని విడిచిపెట్టుకొని ఒక రోజంతా క్యూలో నిలబడ్డ ఒక బస్తా దొరికిన దాఖలు కానరావడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి కష్టం రాకూడదని ఇబ్బంది పడుతున్నారు కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో అందిస్తున్నామని చెప్తున్నారని, తప్పు ఆచరణలో కొనసాగడం లేదన్నారు. తక్షణమే యూరియా కష్టాల నుంచి రైతులను గట్టెక్కించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో యూరియా డీలర్స్ యూరియాను నిల్వ ఉంచుకొని ఒక డిఏపి బస్తా కొంటేనే ఒక బస్తా యూరియా ఇస్తున్నారని, అది రైతులు షాపుల చుట్టూ ఒకటికి పది సార్లు తిరిగితే తప్ప ఇవ్వడం లేదని, తక్షణమే సబ్ కలెక్టర్ స్పందించి సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల వ్యవసాయ అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో డీలర్ షాపులపై తనిఖీలు నిర్వహించి, నిర్లక్ష్యం చేస్తున్న డీలర్ షాపుల్లో లైసెన్స్ రద్దుచేసి సకాలంలో రైతులకు యూరియా అందించాలని లేకపోతే ఆందోళన చేస్తామని అన్నారు. సమావేశం లో నాయకులు తోటపల్లి బాబు రెడ్డి, బుర్రి కుమార్ స్వామి,పాల్గొన్నారు.

# తాడిచర్లలో తారాస్థాయికి యూరియా కష్టాలు..

**ఉదయం నుంచే రైతుల పడిగాపులు .. ఆఖరికి నిరాశతో వెనుదిరిగిన అన్నదాతలు**



**మల్హర్ రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మంగళవారం యూరియా కోసం వచ్చిన రైతులతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మండలానికి గత వారం రోజుల నుండి యూరియా రాకపోవడంతో మంగళవారం యూరియా వస్తుంది అన్న సమాచారంతో ఒక్కసారిగా వివిధ గ్రామాల రైతులు సంఘం గోదాం ఆవరణలోకి చేరుకున్నారు. 444 బస్తాలతో యూరియా లారీ చేరుకోగా బస్తాలకు రెట్టింపు సంఖ్యలో రైతులు చేరుకోవడంతో ఒక్కసారిగా గందరగోల పరిస్థితి నెలకొంది. దీనితో సంఘటన స్థలానికి చేరుకున్న కొయ్యూరు పోలీసులు రైతులను సముదాయించే ప్రయత్నం చేసిన కానీ పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో సొసైటీ సిబ్బంది ముందుగా రైతులకు టోకెన్లు జారీ జారీ చేసి తదుపరి యూరియా బస్తాలను పంపిణీ చేశారు. అయితే దాదాపు 150 మంది రైతుల వద్ద టోకెన్లు ఉండగానే గోదాములో యూరియా బస్తాలు అయిపోవడం గమనార్హం. ఇది ఇలా ఉండగా మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలోని ఓ ప్రైవేటు ఎరువుల దుకాణానికి యూరియా బస్తాలు రావడంతో అక్కడ అదే పరిస్థితి నెలకొంది.

## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణి చేశారు. గ్రామంలో పలు కుటుంబాలకు ఇటీవల ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరి చేసింది. అలాగే గ్రామానికి చెందిన ముత్యాల



సాంబయ్య, భూపతి స్వప్నలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరి అయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరి అయిన చెక్కులను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్ వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. పర్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, పురం రాంబాబు, రాజబోయిన దూడయ్య, బొడ్డుపల్లి రవి, అమ్మిరెడ్డి జయకుమార్, బొంత రాజు, వరంగంటి కమలాకర్, నరిగె శ్రీనివాస్, గొట్టె శివకుమార్, దూడయ్య, ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రొట్టె ఉపేంద్ర అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. మృతురాలి పార్థీవ దేహానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి



సంతాపం తెలిపారు. మృతురాలి కుమారుడు రొట్టె రమేష్, రొట్టె రాజేందర్, కుమారైను పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నాయకులు డ్యాగం శివాజీ, భరత్, సొదారపు బాలయ్య, గోగుల ప్రకాష్‌రెడ్డి, రాజు, బొనగాని ఆగయ్య, స్వామి, రైతులు నిరంజన్‌రెడ్డి, కొలిపాక భాస్కర్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు

**దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి మాధవి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రైతులకు యూరియా బస్తాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుగ్గొండి ఆగ్రోస్ రైతు కేంద్రంకు 444 బస్తాలు 20 మెట్రిక్‌టన్నులు, పరమేశ్వర ఫర్టిలైజర్ షాపుకు 222 బస్తాలు 10 మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. రైతులకు ఆధార్ పట్టాదారు పాస్‌పుస్తకాలతో రైతులకు యూరియా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విజయ్‌కుమార్, హనుమంతు, రైతులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో నూతన అధ్యక్షుల ఎన్నిక

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో నూతన గ్రామ పార్టీ అధ్యక్షులను ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్ తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గొల్లబామతండా, సూర్యపేటతండా, గొల్లపల్లిలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక



సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే గొల్లబామతండాలో బానోతు బాలునాయక్, సూర్యాపేటతండాలు దావత్ భద్రు, గొల్లపల్లిలో ఈదగాని అశోక్‌లను నూతన అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కిసాన్, మైనార్టీ, యూత్ విభాగాల అధ్యక్షులు సంపత్‌రెడ్డి, అమిరుద్దిన్, హరీష్, భూక్య భాస్కర్, ఈర్యనాయక్, భూక్య మోహన్, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకనంద కమిటీ ఆధ్వర్యంలో మహాన్నదానం

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలో గల పదో వార్డులోని వివేకానంద కాలనీలో వివేకానంద కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం సబ్బని లావణ్య



రాజేందర్ కుటుంబ సభ్యులచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్ హాజరై ఆ విఘ్నేశ్వరుని యొక్క ఆశీస్సులు పొంది మహాఅన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కాలనీ అధ్యక్షులు మేడవరపు కమలాకర్ రావు,ఉత్సవ కమిటీ కన్వీనర్ మోతె ఇంద్రసేనారెడ్డి, ఉత్సవ కమిటీ కోశాధికారి బాదాం రంజిత్, సాంస్కృతి విభాగం ముఖ్య కార్యదర్శి పాషికంటి రమేష్, కో కన్వీనర్లు దార గణేష్, దేవులపల్లి సతీష్, పబ్బతి శ్రీనివాస్, రాంబాబు, రవిందర్, ప్రవీన్, గుర్రం నరేందర్, కందాల సత్యనారాయణ, వార్డులోని ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద పూజలు, అన్నదాన కార్యక్రమాలు

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

పట్టణంలో వెలిసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతి రోజు పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద సింగిరికొండ రజిని మాధవ శంకర్ కుటుంబ సభ్యులు పూలమాల వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పిసిసి సభ్యులు పెండెం రామానంద్ పట్టణంలోని పలు వార్డులలో వినాయక విగ్రహాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా 11వ వార్డు శివాజీనగర్, జీఆర్ గార్డెన్స్ సమీపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఎల్‌బిసి గల్లి గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమంలో శ్రీధర్‌కిరణం, కామాక్షి బుక్స్ జనరల్ స్టోర్స్ యజమానులు కొడకండ్ల బిక్షపతి, కొడకండ్ల శ్రీధర్, కొడకొండ వినయ్, కొడకండ్ల వాసులు పాల్గొన్నారు. అదేవిధంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్ రుద్రహోమం చేశారు. అదేవిధంగా పలు ఏరియాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై పాలకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో వరంగల్ నల్లబెల్లి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ



నాయకులు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, హరీష్‌రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనే అంశాన్ని సిబిఐకి అప్పగించడం కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండగట్టి ఆంధ్రరాష్ట్రానికి నీల్లను తరలించడానికి కుట్ర జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు గంట సేపు ధర్నా చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. నల్లబెల్లి ఇంచార్జి ఎస్ఐ గోవర్దన్ చొరవతో దర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు ఊరటి మైపాల్‌రెడ్డి, బోడ విదాయసాగర్, మోర్తాల రాజు, పూస రాజు, కందికొండ రవీందర్, తోలకూరి రాజు, దొనపాటి జనార్దన్‌రెడ్డి, సుధాకర్, గుండెకారి రంగారావు, పూస సుమన్, విజేందర్, మేర్గు రాంబాబు, రమేష్, లాండె రమేష్, శంకర్, కొల్గూరి రాజు, నల్లబెల్లి శోభన్‌బాబు, రమేష్, రవికుమార్, కొల్గూరి మోహన్‌రావు, అక్బర్ పాషా, లింగయ్య, నాగరాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ మాన్‌సూన్‌డే

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాల, అక్షర పాఠశాలలో పిల్లలందరూ రైన్ కోట్స్,గొడుగులతో వానాకాలపు చిరుజల్లులను ఆస్వాదించారు. చిరుజల్లులు కురుస్తుండగా ఎంతో ఆనందంగా ఆటపాటలతో ఆ చిరుజల్లులను ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి ట్రెజరర్ వనజ మేడం హాజరై వర్షాకాలం ఎంతో ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగిస్తుందని అంతేకాకుండా రోగకారకాలైన క్రిమికీటకాలను వృద్ధి చేస్తుందని కాబట్టి మనమందరం ఈ ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

కాళేశ్వరం పై సిబిఐ విచారణ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా
కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం
గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు మోడీ లతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర
బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే
రైతులకు సకాలంలో యూరియా అందించాలి
బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** :కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు.ఈ మేరకు మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది.ఈ సందర్భంగా బడే నాగ జ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు.తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట తెలంగాణకు గుండె కాయని అలాంటి ప్రాజెక్టును కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్ప కూలినప్పుడు సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టా లన్నారు. అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజక వర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించు కోవడం లేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు..రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామా లలో నిలదీయాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగె రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూడం సాగర్, వాంకడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరువ విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగులో వ్యాసరచన పోటీలు

గెలుపొందిన వారికి మెమొంటోల బహుకరణ



**ములుగు,సెప్టెంబర్ 02, ప్రభాతవార్త** ; ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్, జడ్పీ బాలుర హైస్కూల్, జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ,ద్వితీయ,తృతీయ మొమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని, మన ఇండ్లల్లో చెట్లను నాటుకోవాలని,ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లయన్ చుంచు రమేష్,లయన్ దొంతిరెడ్డి బలరాం రెడ్డి,లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ కొండి రవీందర్, లయన్ జగన్,లయన్ ఉదయ్ తో పాటు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయంగా 163 వ జాతీయ రహదారి

రోజులు మారుతున్న రోడ్డు తీరు మారవా.

ప్రమాదాలు జరుగుతానే అధికారులకు కండ్లు పడతాయా.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రం నుండి ములుగు జిల్లా 163 వ జాతీయ రహదారి గుంతల మయమైంది. పసర అభ్యుదయ కాలనీ,గోవిందరావుపేట గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద భారీ గుంతలు పడ్డాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద, 15 రోజుల క్రితం, జాతీయ రహదారి పూర్తిగా పెద్దగా గుంత ఏర్పడినది. వాహనదారులకు ఇబ్బందికరంగా మారి చీకట్లో ద్విచక్ర వాహనదారులు గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు, ఆరు నెలల క్రితం ఇలాంటి పరిస్థితి ఎదురుకాగా, కాంట్రాక్టర్, పసర, కోట గడ్డ పరిధిలో, అలాగే మండల కేంద్రంలో కాలేజీ వద్ద తూతూ మంత్రంగా, పెద్ద పెద్ద గుంతలలో కంకర పోసి చేతులు దులుపుకున్నారు, ఈ రహదారిపై రోజుకు వందలాది ఇసుక లారీలు , వెళుతుండటంతో, రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినది. ఈ రహదారిపై జిల్లా అధికారులు, నిత్యం రాకపోకలు సాగిస్తూనే ఉంటారు. ఎన్. హెచ్. అధికారులు ప్రమాదాలు జరుగుతున్న దృష్టికి వెళ్లిన, మాకేం తెలియదు అంటూ ఉంటున్నారు. గత ఆరు నెలల నుంచి ఈ రహదారిపై పలు పత్రికలలో ప్రచురించిన కానీ ఎన్. హెచ్. అధికారులు పట్టించుకున్న దాఖలాలే లేవు.ఈ రహదారిపై ప్రయాణం చేస్తున్న సమయంలో దగ్గరికి వస్తే కానీ ఆ గుంతలు కనబడతాయి. ఆ గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. పసర, గోవిందరావుపేట గ్రామ స్తులు పసర, ఎస్. ఐ. దృష్టికి తీసుకువెళ్లగా, గోవిందరావుపేట కాలేజీ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై బారికేడ్ ఏర్పాటు చేసి, వాహనాలు పక్కగుండా వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. గ్రామంలో, చాలా చోట్ల గుంతలమైన వాటిని కూడా, మరమ్మతులు వెంటనే చేయాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు, గ్రామంలో జాతీయ రహదారి అస్తవ్యస్తం అయి గుంటలు పడుతుండటంతో, ద్విచక్ర వాహనదారులు , ప్రతిరోజు ప్రమా దాలకు జరుగుతున్నాయి. జాతీయ రహదారి అధికారులు స్పందించి ఆ భారీ గొంతులను పూడ్చే ల చర్యలు తీసుకోవాలని వాహనదారులు, పసర గోవిందరావుపేట గ్రామస్తులు కోరుతున్నారు.



## తుది ఓటర్ల జాబితా ప్రదర్శన.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం,జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ఆదేశాల మేరకు ములుగు జిల్లాలోని 171 గ్రామ పంచాయతీలలో తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురించడం జరిగింది.జిల్లాలోని 171 గ్రామపంచాయతీలు,మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా1536 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# ములుగు వార్త



## ఏటూరునాగారం క్రీడా బాలుర పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల క్రీడా పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ములుగు జిల్లా,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏటూరు నాగారం క్రీడా పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దేహ దారుఢ్య నైపుణ్య పరీక్షలు సెప్టెంబర్ 8,9 తేదీలలో నిర్వహించ బడును.ఆసక్తి కల విద్యార్థులు ఆధార్ కార్డు, కులము, ఆదాయము, స్టడీ సర్టిఫికెట్లు,నాలుగు కలర్ పాస్ ఫోటోలు తీసుకుని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ స్పోర్ట్స్ బాయ్స్ ఏటూరునాగారం నందు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు హాజరుకావాలని ములుగు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త టీ. హరిసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు అర్హతలు 4వ తరగతి పాసై ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. సీట్లు రోస్టర్ విధానంలో ఎస్టీ 58,ఓసి 5,మైనార్టీ 5, బిసి 5,ఎస్సి 5, ఉద్యోగుల పిల్లలు 1, మొత్తం 80 సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని మంగళవారం తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9441619409,949448157, 8096484759, 9866850347 ఇంకా ఏదైనా సమాచారం కొరకు ఈ చరవాణి నెంబర్లును సంప్రదించవచ్చున్నారు.

## ఏదిర లో "ఆశా డే" నిర్వహణ.

వెంకటాపురం ప్రభాత వార్త,



ప్రతీ నెల మొదటి మంగళవారం" ఆశా డే " జరుపుతారు.ఈ కార్యక్రమంలో ముందుగా లక్ష్మీపురం ఆశా కార్యకర్తగా పనిచేస్తూ వరద నీటిలో ప్రాణాలు కోల్పోయిన ఇర్ప.లక్ష్మీకి సంతాపం తెలిపారు. 2 నిమిషాలు మౌనం పట్టించారు. అనంతరం అన్ని జాతీయ ఆరోగ్య కార్య క్రమాల పై డా.పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు.గ్రామంలో పంచా యతీ సిబ్బంది సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటి,ఇంటి సర్వే చేసి జ్వర పీడితుల కు చికిత్స చేసి, హాస్పిటల్ కు తరలించాలని,వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలను బర్త్ వెయిటింగ్ రూమ్ లకు తరలించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో హెచ్.ఈ.ఓ కోటిరెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ రామ లక్ష్మి, ఎస్.టి.ఎల్.ఎస్ వెంకటేశ్వర రావు,వైద్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

## ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి.

సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప.రవీందర్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కోసం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ కు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ స్వాగతం పలికారు. మేడారంలోని ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో మేడారం ప్రాంతం లో జరిగిన 150 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

# యూరియా..ఏదయ్యా..

**యూరియా తంట..**
**కన్నీరు తెచ్చేను రైతు కంట..**
**యూరియా కోసం రైతుల గస్తీ**
**తెల్లవారుజామున నుంచే రైతుల పడిగాపులు**
**క్యూ లైన్ లో రైతు అస్వస్థతకు గురి**
**విఫలమైన రాష్ట్ర సర్కార్ స్థానిక ఎన్నికల్లో ప్రభావం..?**
**మారనున్న "హస్త" రేఖలు**

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా ఎరువుల కొరత తీవ్రం గా కనిపిస్తోంది. ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం కార్యాలయం, డిపోల వద్ద రైతులు గంటల తరబడి పడిగాపులు కాస్తున్నా సరిపడా స్టాక్ దొరక్క తీవ్ర నిరాశతో తిరుగు తున్నారు. పంటలకు కీలకమైన యూరియా అందక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా అందక పంటల పెరుగుదలపై ప్రభావం చూపుతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.. యూరియా కోసం రైతులు తెల్లవారుజామున నుంచే పడిగాపులు కాస్తున్న ఘటన వెంకటాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట ఉదయం 5 గంటల నుంచే రైతులు యూరియా కోసం క్యూ లైన్ కట్టే పరిస్థితి నెలకొంది. యూరియా కోసం రైతులు పడే తిప్పలు తప్పటం లేదు..తెల్లవారుజామున నుంచి పడిగాపులుమండల కేంద్రంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం



వద్దకు చేరుకున్న రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడి గస్తీ కాస్తున్నారు. కానీ యూరియా ఎరువులు సరిపడా అందక ఖాళీ చేతులతో తిరిగి వెళ్తున్నారు. విత్తనాలు వేసి పంటలు నాటిన రైతులకు యూరియా అత్యవసరం అయినా, కొరత కారణంగా పంటల పెరుగు దలపై ప్రతికూల ప్రభావం పడు తుందేమోనని రైతులు భయపడుతున్నారు. పగలు రాత్రి తిరిగినా యూరియా దొరకడం లేదు.. పంటలు ఎండిపోతున్నాయి" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్యూ లైన్ లో అస్వస్థతకు గురైన రైతుమండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట మంగళవారం యూరియా కోసం ఉదయం నుంచి రైతులు క్యూ లైన్ కట్టిన క్రమంలో లైన్ లో ఎక్కువసేపు నిల్చొని ఉండటంతో లింగాపూర్ గ్రామానికి చెందిన బీస సిద్దు అనే రైతు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన స్థానికులు అప్రమత్తమై రైతును సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. యూరియా కోసం రైతులు చావాల్సిందేనా..? అంటూ పలువురు ప్రశ్నించారు.విఫలమైన రాష్ట్ర సర్కార్రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సకాలంలో పరిష్కరించడంలో విఫల



మైందని, రైతులకు అందించే యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యూరియా సమస్య ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది. రైతుల సమస్యలను పట్టించు కోవడంలో ప్రభుత్వం నిరక్ష్యంల్ల చూపుతోందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో లోపాలు తలెత్తడం వల్ల రైతుల సమస్యలు మరింత పెరిగాయని ప్రజలు మండి పడుతున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రభావం..?రాష్ట్రమంతటా యూరియా కొరత పరిస్థితులు రాజకీయ రంగానికీ తాకిడిని ఇస్తున్నాయి. ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఎక్కువగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర సర్కారు రైతుల సమస్యలను పట్టించు కోకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. రైతులు ఎరువుల కోసం పడుతున్న తిప్పలు ప్రభుత్వంపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండటంతో ఆదరణ గణనీయంగా తగ్గిందని, రైతుల ఓట్లలో ఈ అసంతృప్తి ప్రతిఫలిస్తే కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మండలంలో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు

**ఐ. ఎన్. టి.యు. సి. జిల్లా అధ్యక్షుడు**
**కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంగళవారం మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు.. మండల కేంద్రంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వారి చిత్ర పటానికి పూలమాల వేసి వారికీ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గురించి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వారు మహా నేత అని జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ప్రాంతీయ పార్టీ లాగా ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించిన గొప్ప నేత అని అన్నారు. అతను 1978లో తొలిసారిగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంనుంచి శాసనసభలో అడుగుపెట్టిన రాజశేఖరరెడ్డి మొత్తం 6 సార్లు పులివెందుల నుంచి ఎన్నిక కాగా, 4 సార్లు కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి



పార్లమెంటులో అడుగుపెట్టాడు. ఆయన పోటీచేసిన ప్రతి ఎన్నికలలోనూ విజయం సాధించారు. అలాగే1999లో మళ్ళీ శాసనసభకు ఎన్నికై ప్రతిపక్షనేతగా ఉంటూ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వ్యూహం రచించాడు. 2003లో మండువేసవిలో 1460 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రచారం అతని విజయానికి బాటలు పరచింది. 2004 ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి 40వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించడమే, కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు పొందడంతో ముఖ్యమంత్రి పీఠం వై.ఎస్.రాజశేఖరరెడ్డికే దక్కింది. ఆయన సెప్టెంబర్ 2, 2009న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి హాజర వడానికి వెళ్తూ నల్లమల అడవులలో హెలికాప్టర్ ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యాడని ఉద్వేగం తో జంపాల ప్రభాకర్ అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108, 104 లు ఎమర్జెన్సీ సేవలు, ఇందిరమ్మ గృహ కల్పనా, విద్యార్థులకు ఫీజ్ రీ ఇంబర్సుమెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణ మాఫీ లాంటి పథకాలతో ఎంతో మంది పేదలను అభివృద్ధి పరిచిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో, ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జెట్టి సోమయ్య, కనతల నాగేందర్, గుండె బోయిన అనిల్ కుమార్, గొంది కిరణ్, సూరపనేని సాయిబాబా, కాడ బోయిన రవి, చొప్పదండి వసంత, తోకల హాలియా, జంపాల ప్రభాకర్, రస్పుత్ సీతారాం నాయక్,మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల పరామర్శ.

**మంగపేట సెప్టెంబర్2, ప్రభాతవార్త.** మంగపేట మండలం బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అయూబ్ ని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మంగళవారం పరామర్శించారు. ఇటీవలే గుండె నొప్పికి గురైన అయూబ్ గుండె చికిత్స చేయించుకోని హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అయూబ్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు . వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి ్మ నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,జగదీష్ ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, మైనార్టీ సీనియర్ నాయకులు బుట్టో,పార్టీ నాయకులు మూగల రమేష్, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, బీసా సాంబయ్య, కొమరం సిద్దు, రాజు , తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# రైతన్నలకు యూరియా కోసం తప్పని తిప్పలు

**రైతు సమస్యలపై బిఆర్ఎస్ రాస్తారోకో**



**వెంకటాపురం,ప్రభాత వార్త** రైతన్నలు యూరియా కోసం పడుతున్న తిప్పలు అత్యంత దారుణం అని బిఆర్ఎస్ మండలం అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు. అంబేద్కర్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకో చేశారు.బి అర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడారు. మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను గోసపుచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం రైతులను రోడ్లమీద నిలబెడుతుందని ఆవేదన వెలిబుచ్చారు.గత 10 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ రైతులు ఎరువుల దుకాణాల ముందు గోస పడిన పరిస్థితి లేదన్నారు. యూరియా బస్తాల కొరకు రైతులు వేచి ఉన్న దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యపు ఆరోపణలను ఖండిస్తున్నాం అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు .కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిడం రవికుమార్ ,దామోదర్ ,మాజీ సర్పంచులు ఆదిలక్ష్మి ,శ్రీదేవి ,సూరిబాబు, ఎంపీటీసీ సాంబశివరావు ,నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగి ప్రవహిస్తున్న గౌరారం తోగు,,!!

**మేడారం (ప్రభాతవార్త సెప్టెంబర్ 02)**



ఏజెన్సీలో భారీవర్షాలు కురుస్తున్నాయి ఈక్రమంలో మండలంలోని నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్న గౌరారం ప్రాజెక్టుపై వరద ప్రవాహం పడింది. తోగు వరదతో రెండురోజులుగా పొంగిప్రవహిస్తుంది. ఈతోగు ప్రవాహం వరదనీరంతా నర్సాపురం, నేతకానిగుంపు, ఐలాపురం, గ్రామకలలోని పంటపొలాల మీదనుంచి ప్రవహించి కాటాపురం శివారు, సాకరేవు ముదుగు పంటలను ముంచింది. దీనిపక్కనే గల గిరిజన బాలురహాస్టల్ పక్కనుంచె వరదంతా ప్రవహించింది. సమీపంలోని దామెరవాయి చెరువులో కలిసింది. ఈ ఊరచురువులో వరదపెరింది ఇది కుండపోతవర్సం మరొవైపున గౌరారం ప్రాజెక్టువరద నీళ్లు కలవడం మూలంగా చెరువు అలుగుపడింది మత్తడికొట్టుకు పోయెవిధంగా ఉందని రైతులు అంటున్నారు. పైనతెలిపిన తొగుప్రవాహం ఉన్నపంటపొలాలు వరదనీళ్లలో మునిగి ఉన్నాయని పంటలు సాగుచేసిన రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గౌరారంప్రాజెక్టు తూములు, చెక్ డ్యామ్ ఎత్తుపెంచక పోవడం మూలంగా ప్రాజెక్టులో నిల్వచేరవలసిన నీరంతా వృథాగా బయటకు పోతుపంటలను ముంచుతుందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఐ బి అధికారులు అప్రమత్తం అయినప్పటికి దామెరవాయి చెరువులో నీటిసామర్థం పెరగడం మూలంగా చేసేదేమి లేద్దున్నారు. వేసవిలోనె లక్షలాది రూపాయలతో మత్తడి, తూము మరమ్మత్తు పనులు చేయించామని ఐ బి డి ఈ ఎగ్గడి సదయ్య, వర్కు ఇన్స్ పెక్టర్ లు తెలిపారు. కుండపోతవర్షం కారణంగా గౌరారం ప్రాజెక్టు వరదపెరిగి పంటలను నష్టపరిచిందని పంటలు నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కాజీపేట్ ఏసీపి,ప్రశాంత్ రెడ్డి

కాజీపేట మండల్ : సెప్టెంబర్ 2, ప్రభాతవార్త,

కాజీపేట మండల్ :మంగళవారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గణపతి నిమజ్జనం ఏర్పాట్లను ఏసీపి కాజీపేట్ ప్రశాంత్ రెడ్డి, స్థానిక మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు అయినా రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, శానిటేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి సల్ల చెరువును సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి కొన్ని విలువైన సూచనలు చేశారు.అవి వన్ వే ట్రాఫిక్,లైటింగ్,సీసీటీవీ ఏర్పాట్లు,లోతు ప్రదేశాల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, ప్రథమ చికిత్స విభాగం, రోడ్డు కు ఇరువైపులా బారికేడ్,అదనపు



జేసీబీ,క్రేన్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని భక్తులను నిమజ్జనం దృష్టిలో ఉంచుకుని ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేసి నిమజ్జనం ప్రశాంతంగా జరపాలని సూచించారు.

## కళాబృందం ద్వారా పరిసరాల శుభ్రత

63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ రజాలి

సెప్టెంబర్ 2, ప్రభాతవార్త,



కాజీపేట మండల్ :జి.డబ్ల్యు.ఎం.సి తీసుకున్న 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 63వ డివిజన్ లో కళాబృందం ద్వారా ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడమే ఎలా, అలాగే మనం ఉండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల దోమల కాటుకు గురై మలేరియా డైలీరియా డెంగ్యూ వంటి భయంకరమైన వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, మన ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కళాబృందాలు సభ్యులు,, సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి

ప్రభాతవార్త సుబేదారి:

వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. . అదేవిధంగా వడ్డేపల్లిలో



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిట్ సమస్యల ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన ఎం ఈ ఎఫ్

సెప్టెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండ హరిత కాకతీయ నందు మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కలిసి నిట్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రము ఇవ్వడం జరిగింది. నిట్ లో మిగతా డిపార్ట్మెంట్లో సమస్యల పైన కూడా కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బొడ్డు దయాకర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రాజు మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కె. కరుణాకర్ మాదిగ, తాళ్ల కార్తీక్ మాదిగ, ప్రమోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్ లో మహిళా దొంగను పట్టుకున్న ఆర్టీసీ సెక్యూరిటీ కానిస్టేబుల్ పుల్లా భాగ్యలక్ష్మి

ఘనంగా సన్మానించిన హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్

ఆర్టీసీ వరంగల్ డీజిల్ మేనేజర్ డి. విజయభాను

సెప్టెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:సోమవారం మధ్యాహ్నం స్థానిక హనుమకొండ బస్టాండ్ లో హైదరాబాద్ పాయింట్ వద్ద రద్దీగా ఉన్న సమయంలో బస్సు ఎక్కుతున్న ఒక మహిళ చేతికి వేసుకున్న హ్యాండ్ బ్యాగ్ లోంచి డబ్బును దొంగించబోతున్న మహారాష్ట్ర నాగపూర్ కి చెందిన సరిఫా బాయ్ ని అక్కడే సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న పుల్లా భాగ్యలక్ష్మి ఆ దొంగను



గమనించి వెంటనే పట్టుకొని హనుమకొండ బస్టాండ్లో ఉన్న హనుమకొండ పోలీసు వారికి అప్పజెప్పడం జరిగింది. ఆ బ్యాగులో సుమారు 75 వేల రూపాయలు ఉన్నట్లు ఆర్టీసీ సెక్యూరిటీ కానిస్టేబుల్ పుల్లా భాగ్యలక్ష్మి తెలియజేసింది. ఆ దొంగను హన్మకొండ పోలీసు వారు స్టేషన్ తీసుకువెళ్లి విచారణ జరపగా గతంలో కూడా ఆమె అనేక దొంగతనాలు చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా హనుమకొండ బస్టాండ్ లో విధులు నిర్వహిస్తూ దొంగను పట్టించిన ఆర్టీసీ సెక్యూరిటీ కానిస్టేబుల్ పుల్లా భాగ్యలక్ష్మి ని హనుమకొండ ఆర్టిసి రీజినల్ మేనేజర్ డి. విజయభాను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎం ఆఫీస్ సీఐ సరస్వతి, సెక్యూరిటీ విజిలెన్స్ ఎస్ ఎస్ ఐ సతీష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి పాల్గొన్నారు. అలాగే హన్మకొండ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ పుల్లా భాగ్యలక్ష్మి కి వెయ్యి రూపాయల పారితోషికం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కిషోర్, సతీష్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

పరకాల సెప్టెంబర్ 2( ప్రభాత వార్త)

తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పరకాల పట్టణంలోని అమరవీరుల మైదానం,అమరధామంలో స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి,రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి లు శ్రేణులతో కలిసి అమరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. 1947 ఆగస్టు 15న దేశం స్వాతంత్రం పొందినప్పటికీ, నిజాం నవాబు తెలంగాణను భారత్‌లో విలీనం చేయకుండా రజాకర్ల అణచివేత పాలన కొనసాగించాడని పేర్కొన్నారు.రజాకర్ల ఆగడాలను తట్టుకోలేక ఈ ప్రాంత ప్రజలు వందలాదిగా సమరానికి దిగారని, పరకాల అమరవీరుల మైదానం చాపల బండ వద్దకు చేరుకున్నప్పుడు జరిగిన కాల్పుల్లో అనేకమంది అమరులయ్యారని చెప్పారు.రంగాపురం గ్రామంలో ప్రజలను చింతచెట్లకు కట్టి కాల్చివేసిన ఘోర సంఘటనలను గుర్తుచేశారు.నాటి అమరుల సాహసగాథలను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, భవిష్యత్ తరాలకు చరిత్రను అందించాలని ప్రేమేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాచంగురుప్రసాద్, గుజ్జసత్యనారాయణరావు,దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంగాపురుపోత్తం, నాయకులు కాసగాని రాజ్‌కుమార్, బెజ్జంకి పూర్ణచారి, దగ్గు విజేందర్ రావు, ఎర్రం రామన్న, మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్‌కుమార్, మార్త బిక్షపతి, నాగెల్లి రంజిత్, మారేడుగొండ భాస్కర్ చారి, వెలిశెట్టి శారద, పల్లెబోయిన రామన్న, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్, పిట్ట కిషోర్, సారంగా నరేష్, ఉడుత చిరంజీవి, కాగితపు చంద్రమోహన్, దుబాసి కృష్ణప్రసాద్, ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్, కోడెల లింగమూర్తి, కక్కు రాజు, పల్లెబోయిన భద్రయ్య, ఏకు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మబ్బులకు యాదికొస్తేనే వర్షం

## లేకుంటే దిక్కులు చూడాల్సిందే

## అప్పుడప్పుడు ముంచేస్తున్న వాన

*(పరకాల ప్రభాత వార్త )*

పరకాలలో అడపదడపా కురుస్తున్న వర్షాలే తప్ప భారీ వర్షం కురవడం లేదు. మబ్బులకు యాదికొస్తేనే వర్షం కురుస్తున్నది. లేకుంటే అన్నదాతలు దిక్కుల కేసి చూస్తూ ఉండాల్సిందే. ఇప్పటిదాకా కురిసిన వానాలతో భూమి పూర్తిస్థాయిలో తడవలేదని అంటున్నారు. భూగర్భ జలాల మట్టం కూడా ఆశాజనకంగా లేదని అంటున్నారు. అప్పుడప్పుడు ముంచెత్తుతున్న వానతో ప్రాంతాలు మాత్రమే జలమయమవుతున్నాయని ఆ ప్రాంత నివాసాలు వరద ముంపు బారికి గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి రెండు భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలలో నెర్రె పగుళ్ళు పూడ్చుకున్నాయి గానీ వరద నీరు నిలిచింది లేదని అంటున్నారు. ఆగస్టు నాటికే చెరువులు, కుంటల్లో నీరు చేరినట్లయితే మత్స్యకారులు చేప పిల్లలను వేసేవారని చెబుతున్నారు. రోహిణి కార్తె శుభారంభాన్ని పలికిన వేసవి ఎండలే మాడ్చివేశాయని తలుచుకుంటున్నారు జనం. ప్రస్తుతం వర్షాలు ఏకపక్షంగానే కురుస్తూ విపత్తుకు గురి చేస్తున్నాయని చెబుతున్నారు. హైదరాబాద్ అటవీ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. అలాంటిది పరకాల ప్రాంతంలో అప్పుడప్పుడు కురిసే వర్షాలే తప్ప ఆశాజనకమైన వానలు లేవని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# అమరుల త్యాగాలు, బలిదానాలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి

*పరకాల సెప్టెంబర్ 2 (ప్రభాత వార్త*

)పరకాల అమరవీరుల నెత్తుటి సాక్షి గా వారి త్యాగాలు, బలిదానాలను స్ఫూర్తిదాయకంగా తీసుకొని భావితరాలకు చరిత్రను తెలియజేసే విధంగా పనిచేయవలసిన బాధ్యత నేటి తరం పై ఉందని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాల నరసింహా రాములు అన్నారు. పరకాల అమరవీరుల సంస్మరణ దినం సెప్టెంబర్ 2 సందర్భంగా స్థానిక "అమరవీరుల స్మారక భవనం" ఆవరణలోని అమరవీరుల శిలాఫలకానికి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కట్టంగూరి నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రేపాల నరసింహా రాములు మాట్లాడుతూ సెప్టెంబర్ 2 1947 నాడు జరిగిన హత్యాకాండ కు నేటితో 78 ఏళ్లు పూర్తయ్యాయన్నారు. నిజాం నిరంకుశ పాలనలో అనగారిన ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాల కోసం సాగించిన పోరాటంలో భాగంగా పరకాలలో నిజాం పోలీసులు జరిపిన తుపాకీ తూటాల కాల్పుల్లో ఒకేరోజు 22 మంది స్వాతంత్ర సమరయోధులు ఆత్మార్పణం చేశారని, వారి పోరాటాలు, త్యాగాలు వృధాగా పోవు అన్నారు. ఇందులో భాగంగా పరకాల అమరవీరుల స్మారకార్థం అమరవీరుల మైదానములో నిర్మించిన "అమరవీరుల స్వారక భవనం" తో పాటు "అమరధామం" పర్యాటక కేంద్రాలను పదిల పరుచుకొని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా చేయాలన్నారు. తీసుకొని అమరధామం లో నిర్మించిన సజీవ చిత్రాలను పదిల పరిచేందుకు ప్రతి ఏటా రంగులు వేయించాలని అంతేకాకుండా రోడ్డు పక్కన గల విగ్రహాలు ధ్వంసం అయ్యే పరిస్థితి ఉన్నందున వాటి రక్షణ దిశగా గ్రిల్స్ ఏర్పాటు చేయుటకు నిధులు కేటాయించి వాటి రక్షణ, అమరధామం పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఇందుకు పరకాల స్వాతంత్ర సమరయోధుల వారసర సంఘం ఎల్లవేళలా అండదండలు అందిస్తుందని తెలిపారు. వారసుల సంఘం కోశాధికారి పాడి ప్రతాపరెడ్డి, సహాయ కార్యదర్శి ముదురుకోళ్ల సంపత్, జనార్ధన్ రావు, జలాలుద్దీన్, జంగేటి సారంగపాణి, కైలాసం, భూషి ప్రభాకర్ రెడ్డి, కోడెపాక సమ్మయ్య, నర్సింగరావు, విజయ్ కుమార్, లింగయ్య, రాజయ్య, సాంబయ్య, శివ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

*పరకాల సెప్టెంబర్ 2 (ప్రభాత వార్త)*

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్సార్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని రైతులకు ఆపద్బాంధవుడుగా నిలిచి రైతు బాంధవుడుగా పేరు ప్రగతిలో పొందారని కొనియాడారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉండగా చేసినటువంటి మహత్తర కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే



ఉన్నారన్నారు. అటువంటి మహానుభావులు ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గునాథ్,ఒంటేరు రామ్మూర్తి, పోరండ్ల సంతోష్, మడికొండ సంపత్, మెరుగు శ్రీశైలం గౌడ్, పసుల రమేష్ దుబాస్ వెంకటస్వామి, పాడి ప్రతాప్ రెడ్డి, సదానందం గౌడ్,బొచ్చు బాబు,నల్లెల అనిల్, ఒంటేరు శ్రావణ్ కుమార్,పాలకుర్తి శ్రీనివాస్, బొచ్చు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై కుట్రలేలా..

## మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

*పరకాల సెప్టెంబర్ 2( ప్రభాత వార్త)*



కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణకు నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేయడం సిగ్గుచెటని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో విమర్శించారు. రెండు పిల్లర్లు కుంగితే ప్రాజెక్టు మొత్తం అవినీతిమయమైనట్టు, లక్ష కోట్లు అవినీతి అంటూ కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేస్తుందన్నారు.. కృంగిన పిల్లర్లను మరమ్మత్తు చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని ఎన్డీ ఎస్ ఏ రిపోర్ట్ ఇస్తే రేవంత్ సర్కార్ కుట్ర పూరితంగా రిపేర్ మరిచి, తెలంగాణను ఎండబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు.. తెలంగాణకు నీళ్లు ఇవ్వడమే కేసీఆర్ చేసిన నేరమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలు మరిచి పోయి బురద రాజకీయాలు చేస్తున్నరని, కనీసం రైతులకు బస్తా యూరియా ఇవ్వలేని పార్టీ కాంగ్రెస్ అని మండి పడ్డారు. యూరియా కోసం తెలంగాణ రైతాంగం తల్లడిల్లుతుంటే అసెంబ్లీలో చర్చ పెట్టాల్సింది పోయి, కాళేశ్వరం కమిషన్ పుస్తకం ముంగటేసుకోవడం భావ్యమా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తూ సీబీఐ జపం చేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజలు కాపాడుకుంటారని ఆయన పేర్కొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలి.

## . ఎస్ఎఫ్ఐ

*ప్రభాతవార్త సుబేదారి:*




హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి ...విద్య రంగ సమస్యలను పరిష్కరించని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలి

# ఘనంగా వైయస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

*సెప్టెంబర్ 2, ప్రభాతవార్త,*




కాజీపేట మండల్ :వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు,కె.ఆర్ నాగరాజు,ఆదేశాల మేరకు కాజీపేట మండలం మడికొండ కాంగ్రెస్ పార్టీ 64వ డివిజన్ అధ్యక్షులు కుర్లమోహన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి,వైయస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్,తొట్ల.రాజు,కాంటెస్ట్ కార్పోరేటర్స్ వసు కుల శంకర్ బైరి లింగమూర్తి ఓ బి సి వైస్ చైర్మన్ నార్లగిరి కుమారస్వామి దువ్వ విజయ్ నాయకులు బిల్లా రవీందర్ మెట్టుగుట్ట రామాలయ ంచైర్మన్,పల్లపు.అర్జున్,గుర్రం.అమర్నాథ్,కొత్త.కృష్ణారెడ్డి,కంచనపల్లి, పెనుకుల వినయ్, జిట్ట చంటి,నర్రా భాను, కళ్లెపు నరసయ్య, ముంజ రమేష్, భోగి మహేష్, నీలం వేణు, లక్ష్మీ ్మనారాయణ, వేణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను అందజేత

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 2మండలం కొత్తూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఉండే విధానాన్ని చూసి దానిని మా మండలంలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉండాలనే దృఢ సంకల్పంతో ప్రతి పేద విద్యార్థి ఉన్నత శిఖరాలు ఎదగాలనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు

# కేయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ నూతన అడిషనల్ కంట్రోలర్ ని ఘనంగా సన్మానించిన ఎం ఈ ఎఫ్



సెప్టెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అడిషనల్ కంట్రోలర్ గా బాధ్యతలు చేపట్టిన పొడేటి శ్రీనివాస్ ని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం.ఈ.ఎఫ్ ) ఆర్టీసీ విభాగం తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి (ఆర్టీసీ ఎంఈఎఫ్ వరంగల్ రీజినల్ ఇంచార్జ్) మాట్లాడుతూ నూతనంగా స్వీకరించిన అడిషనల్ కంట్రోలర్ బాధ్యతలు ఎంతో అపురూపమైనటువంటి అవకాశమని కొనియాడుతూ ముందు ముందు అనేకమైన ఉన్నత అవకాశాలను పదవులను అందిపుచ్చుకోవాలని అన్నారు.

# 15 లోగా ఇన్స్పైర్ నామినేషన్లు పూర్తి చేయాలి

## - డి ఇ ఓ వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 1 :*

హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి సోమవారం తన కార్యాలయ గదిలో జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామితో పాటు ఇన్స్పైర్ మండల కోఆర్డినేటర్ల తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పలు రకాల సమస్యలకు విద్యార్థుల ద్వారా సృజనాత్మక వైజ్ఞానిక పరిష్కారాలను కనుగొనెందుకు ఎంతగానో దోహదం చేస్తుందని, విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఇన్స్పైర్ మనాక్ నామినేషన్లకు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను ఆన్లైన్ ద్వారా నమోదు చేయుటకు ఈ నెల15వ తేదీ తుది గడువుగా ఉన్నందున ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తప్పనిసరిగా 6 నుండి 10వ తరగతి విద్యార్థులుగల పాఠశాల నుండి ఐదు నామినేషన్లు మరియు 11,12 వ తరగతులు కల పాఠశాలలు అదనంగా రెండు నామినేషన్లను నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రైవేటుయాజమాన్య పాఠశాలలు తప్పనిసరిగా వారి విద్యార్థుల కోసం ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని పాఠశాలలు ఇన్స్పైర్ నామినేషన్లను సకాలంలో నమోదు చేయించాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారులతో చరవాణి ద్వారా సమావేశం ఏర్పాటుచేసి మండల కేంద్రంలోని సిబ్బందితో పాటు మండల ఇన్చార్జి మరియు పాఠశాల సముదాయ ఇంచార్జి ఉపాధ్యాయులను సమన్వయం చేసి సకాలంలో జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు ఇన్స్పైర్ ప్రాజెక్ట్ ప్రతిపాదనల నమోదును గడువు కంటే ముందే పూర్తి చేసేటట్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు-రైతులకు కష్టాలు..!

### - నియోజకవర్గానికి గుండెకాయ బచ్చన్నపేట

### - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ బచ్చన్నపేటకు వచ్చినప్పుడు రోడ్లపై ముసలోళ్ళు తప్ప, యువకులు కనబడలేదని దాంతో కెసిఆర్ కంటతడిపెట్టి స్వరాష్ట్రం సాధించు కుంటేనే బాధలు తీరుతాయని చెప్పారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రమాదంలో గాయపడి కోలుకున్న తర్వాత మొదటిసారిగా బచ్చన్నపేట వచ్చిన సందర్భంగా పోచన్నపేట నుంచి బచ్చన్నపేట గ్రామం దాటే దాకా టిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఒగ్గుడోలువిన్యాసాలు, కోలాటం ఆటలతో, టపాసులు కాలుస్తూ భారీఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాలో గజమాలతో తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ బచ్చన్నపేట అన్నారు. స్వరాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ కాగానే గోదావరి జలాలతో బచ్చన్నపేట గుడిచెరువు నింపడం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన రెండేళ్లలో చెరువులు నింపిన పాపాన పోలేదన్నారు. తెలంగాణకోసం ప్రాజెక్టులు పెట్టిన కేసీఆర్‌ను శిక్షించాలన్న దుర్బుద్ధితో కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందన్నారు. ఆ కాళేశ్వరం వద్దని బనకచర్లకు గోదావరి జలాలు తరలించబోతున్న ఇక్కడ నేతలు పట్టించుకోవడంలేదన్నారు. మన నీళ్లను చంద్రబాబు దోచుకే కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు రైతులకు కష్టాలు మొదలు అవుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వచ్చే మూడేళ్లలో తన ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచుల ఫోరం మాజీ మండలఅధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీఅధ్యక్షుడు దూడల కనకయ్య, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, పిఎస్ఎ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# సత్రంకాలనీలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు

*జనగామ టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని సత్రంకాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను స్థానిక అంగన్వాడీ టీచర్ వేముల స్వర్ణలత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన




కార్యక్రమానికి సూపర్‌వైజర్ పూర్ణిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారుమాట్లాడుతూ పోషకాహార వారోత్సవాలు ఈనెల 1వ తేదీనుంచి 7వ తేదీ వరకు జరుగుతాయని, ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం వార్డులోని గర్భిణీలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగిందన్నారు. అనంతరం తల్లులు పిల్లలు తీసుకునే పోషకాహారం గురించి విటమిన్స్ కూరగాయలు పండ్లు చిరుధాన్యాలు ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని తెలియచేశారు. తినే ఆహారంలో ఎక్కువగా నువ్వులు, బెల్లం, కొర్రలు, పల్లీలు, సజ్జలు, రాగులు ఎక్కువగా తీసుకోవాలని, అలాగే ఏ సీజన్లో దొరికేపండ్లు తీసుకోవాలని, మునగాకులో ఎక్కువగా ఐరన్ ఉంటుంది కాబట్టి గర్భిణీలు, బాలింతలు ఎక్కువగా తీసుకోవడంవల్ల పాలు చాలా ఉత్పత్తి అవుతాయని తెలిపారు. గుడ్డులో ప్రోటీన్ ఉంటుంది కాబట్టి ఎక్కువ కోడిగుడ్లు, పప్పులు బాగతినాలని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా ప్రమీల, లక్ష్మీ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం సందర్శించిన కలెక్టర్

*జనగామ టౌన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :*

జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా భద్రతా పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని నియంత్రణ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలైన వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేసి, పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన పార్టీ ప్రతినిధులు, ఆర్.డి.ఓ గోపిరామ్, ఎన్నికలశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రజెండా వెలుగులోనే పనిచేస్తాం

*బచ్చన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎర్రజెండా వెలుగులోనే పనిచేస్తాం అని సిపిఎం మండల కమిటీ సభ్యులు బైరవని బలరాములు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కేసిరెడ్డిపల్లి సిపిఎంగ్రామ శాఖఆధ్వర్యంలో నాడు భూమి కోసం భుక్తి



కోసంవెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైనటువంటి అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు మాట్లాడుతూ కేసిరెడ్డిపల్లి గ్రామం అమరుల త్యాగాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు పుట్టినిల్లు అన్నారు. అమరవీరుల ఆశయాలను తుదకంట తీసుకెళ్తామని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎర్రజెండా వెలుగులోనే పనిచేశారన్నారు. కొన్నిపార్టీలు తెలంగాణ సాయుధ పోరాటంతో సంబంధం లేని వాళ్ళు విమోచన దినమని విలీన దినమని ఆ యొక్క అమరవీరుల త్యాగాలను గుర్తించడం లేదన్నారు. అలాంటి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఇమ్మడి బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, లక్ష్మణ్, గాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు

*చిల్పూర్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. మార్చి 25నుంచి ఈరోజు మంగళవారం వరకు సుమారు ఐదునెలల 8రోజులకు గాను లెక్కించగా రూ.10.67లక్షల ఆదాయంతోపాటు విదేశీ కరెన్సీ కతర్ దేశానికి చెందిన పది రీయల్స్ వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు చిందం వంశీ, ఇండియన్ బ్యాంక్ మల్కాపూర్ శాఖ అధికారులు, దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్, గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, రత్నాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.






# మంత్రి రాజనర్సింహాకు ఘనస్వాగతం..

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మంగళవారం జనగామ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర



రాజనర్సింహాకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతోపాటు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టరేట్‌లో మంత్రి రాజనర్సింహా కలెక్టర్ రిజ్వాన్‌బాషా, అదను కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు ఇతర అధికారులతో జిల్లాకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అనంతరం మంత్రి కలెక్టరేట్‌లోని పలు శాఖలను సందర్శించి పరిశీలించగా కలెక్టర్ వారికి వివరాలు తెలియచేశారు.

# జూనియర్ కళాశాల మంజూరుకోసం ఎమ్మెల్యేకు వినతి

*బచ్చన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం బచ్చన్నపేట మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ బచ్చన్నపేట పేట మండల కేంద్రంలో ప్రభుత్వ



జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక ఉన్నత చదువుల కొరకు విద్యార్థులు జిల్లా సెంటర్‌కు వెళ్లి చదువుకుంటున్నారు. సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు సాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్, అఖిల్ ,శ్రీధర్ ,కమల్, రాకేష్, అరవింద్ ,సతీష్, ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్‌కు అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా పదవీ బాధ్యతలు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కేయూబయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ కు కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ నేతృత్వంలో అభినందనలు తెలిపారు. మంగళవారం కేయూ అధనపు పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువతో ఘనంగా సన్మానించారు. కేయూ అధనపు పరీక్షల నియంత్రణాధికారిగా మంచి మార్పులు తేవాలని, విద్యార్థులకు త్వరితగతిన పరీక్షలఫలితాలను విడుదల చేసేలా చూడాలని కోరారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను



పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు, కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల సూపరింటెండెంట్ బి.ప్రభాకర్, రణధీర్, విజయరావు, డాక్టర్ సంగాల ఎఫ్రామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో

### -వంట వార్పుతో నిరసన తెలిపిన రైతులు

### -మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

ఖానాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని బుదరావుపేట గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం నర్సంపేట మహబూబాబాద్ జాతీయ రహదారిపై ధర్నాను నిర్వహించారు. రైతులు భారీ ఎత్తున రాస్తారోకో చేపట్టడంతో రహదారి స్థంబించిపోయి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. యూరియా కోసం ఎన్ని సార్లు రోడ్డు ఎక్కడానికి కారణం ఎవరని అధికారులను రైతులు ప్రశ్నించారు. పంటలకు సమయానికి యూరియా అందడం లేదని పంటలన్ని ఎరుపు రంగులోకి మారిపోతున్నాయని దిగుబడులు ఎలా వస్తాయని మళ్లీ ఈ సంవత్సరం కూడా అప్పుల పాలవుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అధికార పార్టీ రైతులకు కొమ్ముకాస్తూ ఇంటికి తీసుకెళ్లి మరి యూరియా బస్తాలు ఇస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌లు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ యూరియా సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరించకపోతే రైతులందరితో కలిసి ఉధృతంగా ఉద్యమాన్ని చేపడుతామని అన్నారు. ప్రభుత్వానికి కొంచెం కూడా సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులందరు యూరియా కోసం తెల్లవారు జామున మూడు గంటల నుండి



యూరియా కోసం లైన్లో నిలబడుతుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులే లైన్లో నిల్చుంటున్నారని చెబుతుంటే వీరిని ఇంకేం అనాలో అర్థం కావడం లేదని అన్నారు. మహబూబాబాద్ జిల్లాకు వెళుతున్న యూరియా లారీలను ఆపి వాటి నుంచి యూరియా బస్తాలు రైతులు తీసే ప్రయత్నం చేయగా కాసేపు పరిస్థితి ఉధృతంగా మారింది. సీఐ సాయి రమణ, ఎస్ఐ రఘుపతిలు రైతులకు నచ్చచెప్పి రెండు మూడు రోజుల్లో యూరియా వచ్చేలా ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి యూరియా వచ్చేలా చేస్తామని హామి ఇవ్వడంతో రైతులు ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేసుకున్నారు.



# లంబాడిలను గిరిజన తెగల నుంచి తొలగించాలనేది రాజ్యాంగ వ్యతిరేకం

### -లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్

నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పార్లమెంటులో చట్టం ద్వారా లంబాడ, బంజార, సుగాలీలను రాజ్యాంగబద్ధంగా గిరిజనులుగా గుర్తించారని వారిని తొలగించాలనేది రాజ్యాంగ వ్యతిరేకమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో గెలిచి ఆదివాసి గిరిజనులను మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తెల్లం వెంకట్రావు, బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మరొక కాంగ్రెస్ నాయకుడు స్వయం బాబురావు అనునిత్యం లంబాడీల గురించి మాట్లాడకపోతే విరికి పుట్టగతులు ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీ నేర్పిన విద్య ఇది తప్ప వేరే అంశం మాట్లాడకూడదు అని ఆంక్షలు విధించినట్టు ఉంది అందుకే వీరికి నిద్ర పట్టడం లేదు. మరొకసారి లంబాడి గిరిజనులపై ఆవాకులు చవాకులు మాట్లాడిన లంబాడి గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. మేము చట్టబద్ధంగా ఉన్నాం ఎవరికి వ్యతిరేకం కాదు ఎవరికి అనుకూలం కాదు మా గురించి ఎవరు మాట్లాడిన లంబాడి జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన మాట్లాడిన ఊరుకునేది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే లంబాడి కులాన్ని కించపరుస్తూ ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్న మీ పార్టీ నాయకులను వారిపై చర్య తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడి గిరిజనుల సత్త చూపిస్తామన్నారు.




# ఉప్పరపల్లి పాఠశాలకు జిల్లాలో ద్వితీయ బహుమతి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో మరోసారి సత్తాచాటారు. జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటిల్లో భాగంగా పాఠశాలకు చెంది విద్యార్థి మంద అంజి లయ వాయిద్యం(డప్పు) విభాగంలో ప్రతిభ చాటుకున్నారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. ఈ మేరకు గైడ్ టీచర్ వీరగోని స్వప్న బహుమతి సాధించిన విద్యార్థికి పాఠశాలలో మంగళవారం అభినందించారు.

**-విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి....**

కాగా పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించారు. పాఠశాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు చేతుల మీదుగా అందుకు సంబంధించిన మెటీరియల్‌ను వారికి అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తేజావత్ జయ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్; బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మొగిళి, మాధవి, సుందర్, సతీష్‌కుమార్, రమాదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఎ.రాజేంద్రప్రసాద్ రెడ్డి

నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే మనం ఆరోగ్యంగా ఉంటామని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు.బాలాజీ విద్యాసంస్థలలోని బాలాజీ విద్యా కళాశాల చాత్రోపాధ్యాయులచే మంగళవారం నిర్వహించబడిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ అందరూ ఆహారం తీసుకుంటారని పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకున్న వారే ఆరోగ్యవంతంగా ఉండి మనుగడ కొనసాగిస్తారని అన్నారు ప్రస్తుత కాలంలో ఇంట్లో వంట చేయడం తగ్గి ఆధునిక పోకడలకు పోతూ మన ఆరోగ్యాన్ని మనమే పాడు చేసుకుంటున్నామని మా చిన్నప్పుడు నానమ్మ అమ్మమ్మలు ఉదయం సాయంత్రం స్నాక్స్ రూపంలో ప్రత్యేక పౌష్టికాహారాలను కాలానికి అనుగుణంగా బెల్లం పల్లీలు మొక్కజొన్నలు లాంటి ప్రకృతిలో లభించే పదార్థాలతో లభించే పదార్థాలతో చిరుతొల్లు తయారుచేసి అందించే వాళ్ళని అలా ఆరోజు తినడం వల్లనే ఈరోజు మేము ఆరోగ్యంగా ఉన్నామని ప్రస్తుత దైనందిన జీవితంలో ఫాస్ట్ ఫుడ్ కలవాడు పడిన పిల్లలు ఆహారాన్ని జంక్ ఫుడ్ రూపంలో తీసుకుంటూ అసలైన పోషకాలను తీసుకోవడానికి తగ్గిస్తున్నారని దీనివల్లనే తరచుగా అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు అలాంటి పౌష్టికాహారాన్ని మరిచిపోతున్న ఈ క్రమంలో మన కళాశాల విద్యార్థులు ఇలా పోషకాలతో కూడిన ఆహారాన్ని తెలియజేయడం కోసం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం చేయడం శుభపరిణామం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిట్స్ ప్రిన్సిపల్ హరిహరన్, బాలాజీ విద్యా కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రసాద్, కొండా శ్రీనివాస్, అకాడమిక్ డీన్ నారాయణ, లెక్చరర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, సూరయ్య, దామోదర్, రాధిక తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

# ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన




పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓర్సు రాజేందర్,గంగుల రంజిత్,ఉడుగుల క్రాంతి కుమార్, షేక్ హుస్సేన్, రోడ్డ శ్రీకాంత్, గాండ్ల అరున్, డేవిడ్,కార్తీక్,లహరి,మిలాన్,రమేష్,రిత్విక్ రాంబాబు, నాగరాజు,రనదీప్,రవి,బా ర్గవ్,సతీష్,సందీప్,రాజు,రాకేష్ భరత్, పవన్ కళ్యాణ్,శివ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా

చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ చెన్నారవుపేట మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలను ఖండిస్తూ నిరసనగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ శ్రేణులు ప్రధాన రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకటన్న మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కాళేశ్వరం డ్రా ఆడుతున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి అవినీతి అక్రమాలు జరుగలేదన్నారు. వాస్తవం ఏమిటో ప్రజా కోర్టులోనే తెలుసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, సొసైటి చైర్మన్లు, మండలఅ ధికార ప్రతినిధి, ఉపాధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శి, యూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రక్షణ సూత్రాలు పాటించిన గని కార్మికులకు అభినందన

భూపాలపల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1 ఇంక్లైన్ గని యందు నిర్వహించిన కార్యక్రమంలో 55 వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు సందర్భంగా నిర్వహించిన పోటీలలో సింగరేణి వ్యాప్తంగా గ్రూప్ 2 అండర్ గ్రౌండ్ మైన్స్ లో ప్రథమ బహుమతి సాధించినందుకు గాను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కేటీకే 1 ఇంక్లైన్ ఉద్యోగులను మరియు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ వరుసగా మూడు సంవత్స రాలు సేఫ్టీ లో బహుమతులు గెల్చుకోవడం చాలా అభినందనీయమని,ఈఅవార్డు సాధించి నందుకు, మరియు మీ అందరితో మాట్లాడే అవకాశం కలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని, భద్రతా పట్ల మనం ప్రతి ఒక్కరూ తీసుకుంటున్న కట్టు దిట్టమైన చర్యలు మన సంస్థకు, ఉద్యోగులకు, మన కుటుంబానికి చాలా అవసరమని, భద్రతా ఏ ఒక్క వ్యక్తి లేదా విభాగానికి చెందినది కాదని , మొత్తం మన భవిష్యత్తుకు సంబంధించినదని,మన జీవితాలు, వనితనం, ప్రగతి భద్రతపై ఆధారపడి ఉంటాయన్నారు. గత సంవత్సరాల్లో మనం



ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని, అధిక కృషితో భద్రతా ప్రమాణాలు నిలబెట్టుకున్నాం. ఈ 55వ భద్రతా పక్షోత్సవాల విజయ వేడుక సందర్భంగా, భద్రతా అంశాలలో అగ్రగామిగా నిలిచిన ఉద్యోగు లందరికీ అభినందనలు. మీరు చూపిస్తున్న భద్రతతో సాధించిన ఉత్పత్తిని, జాగ్రత్తలు, మరియు బాధ్యతలతోనే సంస్థ ప్రగతి సాది .స్తోంది. మీ ఈ కృషిని వచ్చే సంవత్సరం కూడా ఇలాగే కొనసాగించాలని ఆశిస్తున్నాను.మన సంస్థలో భద్రతా మరింత మెరుగుపర్చుకోడానికి అన్ని డిపార్ట్మెంట్ లతో కలిసి పనిచేయడం, ఉత్సాహంగా ముందుకు సాగడం అవసరం. ప్రతి ఒక్క ఉద్యోగి భద్రతకు సంబంధించిన విధానాల్లో చురుకైన పాత్ర పోషిస్తారని నమ్మకం నాకు ఉంది. ఇవి కాకుండా, భద్రతా పక్ష వేడుకలో బహుమతులు అందుకున్న ప్రతి ఉద్యోగి కి నా హృదయ పూర్వక అభినందనలు. మీరు చూపించిన శ్రమ, నిబద్ధత, చైతన్యం సంస్థకు మార్గదర్శకాలు అవు తాయని ఆశిస్తున్నాను.భద్రతా పక్షం కార్యక్రమాలు మనందరికి గుర్తు చేస్తున్నాయి భద్రతా ప్రమాణాలు పాటించడం మనకు, మన కుటుంబానికి, మరియు సంస్థకు ఇది ఒక శ్రేయస్కర మార్గం అందరం కలసి జాగ్రత్తగా, బాధ్యతగా, మరియు శ్రద్ధగా ముందుకు సాగాలని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం .!! మాల ఎర్రన్న, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గని మేనేజర్ తిరుపతి , గ్రూప్ ఇంజనీర్ సారంగాణి ,సి ఎం ఓ ఏ ఐ ప్రతినిధి ఎండి యాసీన్ , గని సంక్షేమ అధికారి కిషోర్ ,సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ కుమార్, పిట్ ఇంజనీర్ ప్రవీణ్, సర్వే అధికారి ఎస్ శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి, నాయకులు బి శ్రీనివాస్ , పిట్ కార్యదర్శులు సదయ్య, సమ్మయ్య ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణను ఆపాలి

భూపాలపల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

సింగరేణి కార్మిక హక్కుల కోసం తాతలు తండ్రుల పోరాటాల వల్లనే ఈనాడు మనం జీవిస్తున్నామని ఏఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ చంద్రగిరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు క్రమ పద్ధతిగా ఎక్కువైతున్నారు, పర్మనెంట్ కార్మికులు దినదినం తగ్గుతున్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. సింగరేణిలో ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులన్నీ కూడా 1998లో సింగరేణిలో ఎన్నికల పక్రియ తీసుకొచ్చి గెలిచిన కార్మిక సంఘాలు తమ ఆర్థిక రాజకీయ నాయకుల స్వలాభం కోసం ప్రభుత్వాలతో కుమ్మక్కై పోరాడి సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా కొల్లగొట్టుక పోయినాయి. సింగరేణి తల్లి ప్రమాదంలో ఉంది. సింగరేణి తల్లిని రక్షి ంచుకునే బాధ్యత యూనియన్ల తో పాటు యువ కార్మికులపై ఆధారపడి ఉంది. కార్మిక వర్గం ఏకంగ కాకపోతే సింగరేణి ని కనుమరుగు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో బొగ్గు బ్లాక్ లను వేలం వెయ్యబోతున్నది. మన రాష్ట్రప్రభుత్వం సింగరేణి కంపెనీ తో పాటు కొన్ని



యూనియన్లు వేలంలో పాల్గొనాలని, ఈ వేలంలో బిజెపి పార్టీ పెంచి పోషిస్తున్న ఆదాని అంబానీ తోపాటు జిందాల్ వేదంతా కంపెనీలో ఇతర కార్పొరేట్ సంస్థలు, బహుళ జాతి కంపెనీలకు తో పోటీపడి వేలం పాటలో మనము నెగ్గగల మాకార్పొరేట్ శక్తులతో తట్టు కోలేనందున కొత్త బొగ్గు బ్లాక్ లను గతంలో లాగా నేరుగా కేంద్ర ప్రభుత్వం బేషరతుగా సింగరేణి సంస్థకే అప్పగించాలి. ఇది కూడా ప్రభుత్వ రంగ సంస్థ గనుసింగరేణి సంస్థకు భవిష్యత్తు లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కుట్రలను ఎండగడుతూ ఐక్య పోరాటాలు నిర్మిద్దాం. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ దుర్మార్గమైన చర్యలను ఖండిద్దాం. తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణి తల్లిని కాపాడుకుందాం. బంగారు భవిష్యత్తు నిర్మించుకుందాం. యూనియన్లకు అతీతంగా సింగరేణి పరిరక్షణకై కార్మికులు కామ్రేడ్ చంద్రగిరి శంకర్ పిలుపునిచ్చారు.

# ఆదర్శ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి. ..

విద్యార్థులతో కలిసి సహా పంపి భోజనం.

**చిట్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, వసతిగృహాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులను, పరిసరాలను కలియతిరిగి విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో అందుతున్న విద్య, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు భాగంగా పాఠశాలలను సందర్శించబోయిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రిన్సిపాల్, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల క్రీడా మైదానంలో వర్షపు నీరు నిలుస్తుందని, వసతి గృహంలోని విద్యార్థినిలకు గ్లిజర్, ధోబి ఘాట్ లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విద్యార్థులు ఏ కరవు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ జీవన్ కుమార్ కు ఫోన్ చేసి పనులకు అవసరమైన ఎస్టిమేట్లను తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థినిలకు కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచి, నాణ్యమైన విద్యతోపాటు,



పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు . విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని కోరారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు గడ్డం కొము రయ్య, చిలుకల రాజ కొమురయ్య, అల్ల కొండ కుమార్, అల్లం రాజు, ఎస్ ఓ సునీత, ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ ని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

**టేకుమట్ల సెప్టెంబర్ 02 ప్రభాత వార్తక్ష** టేకుమట్ల గ్రామ ప్రజలందరూ కరువు కాటకాలు లేకుండా ప్రజలందరికీ ఆహారం దొరికే విధంగా సుఖ సంతోషాలతో ఉండాలని. టేకుమట్ల తాజా సర్పంచి పొలాల సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. తన సోదరుడు కీ!! శే !! పొలాల రామ్ రెడ్డి జ్ఞాపకార్థంగా టేకుమట్ల గ్రామంలోని ముదిరాజ్ కాలనీ వినాయకుని వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టేకుమట్ల తాజా సర్పంచ్ పొలాల సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యా కార్యక్రమం అన్నదానం ద్వారా మన ఇతరులకు సహాయం చేసినప్పుడు మనకు గొప్ప సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడ హరిత, పొలాల వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పొలాల రాణి, పొలాల రజిత, సింధు, విజయ్, బిందు గణేష్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



# కేసుల దర్యాప్తు వేగంగా, పారదర్శకంగా జరగాలి. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే...

రిసెప్షన్ హాల్ ప్రారంభం. ..

పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్పీ.



**చిట్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతంగా , పారదర్శకంగా జరగాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన రిసెప్షన్ హాల్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రశాంత వాతావరణం కోసం కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని పేర్కొన్నారు. ప్రధానంగా యువత పెడదారిన వెళ్లకుండా అవగాహన కల్పించాలని కోరారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా, స్నేహపూర్వక వాతావరణం లో సేవలు అందించేందుకు రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని చెప్పారు. కార్యక్రమంలో డి.ఎస్.పి సంపత్ రావు, సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరత నివారించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఎరువుల కొరత కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు .జంగేడు సహకార వ్యవసాయ సంఘలీ వద్ద రైతులతో తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్ మాట్లాడడం జరిగింది.భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రైతులు పంటలు వేసుకొని ఎరువుల కోసం వ్యవసాయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వెంటనే యూరియా మరియు ఇతర ఎరువులు సకాలంలో అందించాలని రైతులు వారి రోజువారి పనులు వీడి ఎరువుల కోసం ప్రతిరోజు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒక్కో రైతుకు 10 నుండి 20 బస్తాల యూరి అవసరం ఉండగా ఒక్క బస్తా మాత్రమే రోజుల తరబడి ఎదురు చూస్తుండగా ఇస్తున్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో మనుగడ సాధించలేదని గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలు మళ్లీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నారు. దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదు వెంటనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు సరిపడా ఎరువులు అందించాలని తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ రవి పటేల్ అన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జాతీయ రహదారి దిబ్బందిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తామని రవి పటేల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బయ్యారంలో యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

## -రెండు గంటల పాటు రాస్తారోకో

బయ్యారం,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మహిళలు, రైతులు యూరియా కోసం మంగళవారం రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. రైతుల ధర్నాతో రహదారి ఇరువైపుల వాహనాలు నిలిచిపోవడంతో బస్సుల్లోని ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. కిలోమీటర్ మేర రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ న్యూడెమోక్రసి నాయకులు కదిలొచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ఒక దశలో అధికారులను చుట్టుముట్టి ఆందోళన చేశారు. కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రోజుల తరబడి యూరియా కోసం ఇబ్బంది పడుతున్నా అధికారులకు పట్టింపు లేదన్నారు. రైతులతో మండల వ్యవసాయ అధికారి రాంజీ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా సొసైటీల పరిధిలో 1550బస్తాల యూరియా అందుబాటులో ఉందని, గంధంపల్లిలో 444, ఉప్పల పాడులో 222, రామచంద్రాపురం 444, బయ్యారం 444 బస్తాల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని, జిల్లా నుండి యూరియా సప్లై నిరంతరం జరుగుతుందని వ్యవసాయ అధికారితో పాటు తహశీల్దారు నాగరాజు తెలపడంతో రైతులు రాస్తారోకో విరమించారు. రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ఎస్సై తిరుపతి తన సిబ్బందితో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఆందోళనలో మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, ఆంగోతు బిందు, గౌని ఐలయ్య, నామ బాబురావు, పార్టీ నాయకులు, మహిళలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సీబీఐ విచారణకు నిరసనగా బిఆర్ఎస్ ఆందోళన

బయ్యారం,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీపై రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను అర్ధరాత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని, కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్, మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో మంగళవారం కేంద్రంలో ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసే నది జలాలను ఆంధ్రాకు తరలించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోతు బిందు, సత్యనారాయణ, శ్రీకాంత్, ఐలయ్య, శ్రీను, లక్ష్మణ్, వెంకన్న, శ్రీను, రామకోటి, సంపత్, ఉదయ్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీలను అమలు పరుచాలి

బయ్యారం,సెప్టెంబర్2,ప్రభాతవార్త:




కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని గద్దం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అనేక ఉచిత పథకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. దేశానికి రైతే రాజు అని పాలకులు చెప్పడమే తప్పా రైతులకు సకాలంలో యూరియా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. గ్రామపంచాయతీల్లో నిధులు లేకపోవడంతో చెత్త పేరుకపోయిందని, ప్రజలు తీవ్ర అనారోగాల బారిన పడుతున్నారన్నారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు, ఊకె పద్మ, వీరభద్రం, భిక్షం, వెంకన్న, రాకేష్, వీరభద్రం, మురళి, నర్సింహా, వెంకన్న, తిరుమలేష్, సోమక్క, నాగేశ్వరరావు, రవి, ఐలయ్య, శేషు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై
## అధికార పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి

గార్ల,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టుపై అధికార పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రలను ఎదుర్కోవాలన్నారు. తెలంగాణ నదీ జలాలను ఆంధ్రాకు తరలించి కాళేశ్వరంను ఎడ్డగట్టే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రాధాకృష్ణ, రమేష్, మురళి, ఖదీర్, శ్రీనివాస్, బాలు, భరత్, బాలు, లక్ష్మీనారాయణ, సలీం, పద్మ, నర్సింహా, బాలాజీ, సక్రు, శంకర్, విజయ్‌కుమార్, యాకుబ్‌పాషా, రామయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట విద్యాశాఖ అధికారిగా దక్షిణమూర్తి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారిగా దక్షిణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.


## ఇందిరమ్మ ఇండ్లపనులు వేగవంతం చేయాలి

చిల్పూర్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు లొకేషన్ ఇబ్బందులతో నిర్మాణ పనులు ఆగిపోవడంతో ఈ విషయాన్నీ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలియజేయగా సమస్య పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా మంగళవారం శ్రీపతిపల్లి గ్రామానికి హౌసింగ్ పీడీ, ఎఈ వచ్చి లబ్ధిదారులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. రెండుమూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్విని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు రమేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పొలబోయిన నరేష్, బైరి సత్యనారాయణ, గుర్రపురాజు, మోతె ఉపేందర్, ఆసరి రాజయ్య, ముక్కెర వనేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన వివేక్ సిద్ధార్థ

గార్ల,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



పంజాబ్ రాష్ట్రం లూథియానాలో జరిగే 75వ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు గార్ల మండలంలోని జీవంజిపల్లికి చెందిన ఉప్పర వివేక్ సిద్ధార్థ ఎంపికైనట్లు మండల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ సుత్రపు జయశంకర్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల బాలుడి తండ్రి ఉప్పర శ్రీనివాస్ తన కుమారుడిని జాతీయస్థాయి క్రీడాకారునిగా ఎంపిక కావడం పట్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ వంగ రామన్న రుణం తీర్చుకున్నాడని ఆనందం వ్యక్తం చేశారు. వివేక్ సిద్ధార్థ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల సిఐ నటేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీనివాస్, తోడేటి రాము, ప్రశాంత్, ఉమేష్, చంద్రశేఖర్, ఆశీష్, జైన్, మహేష్, సోమంత్, నర్సింహారావు, ఏజస్, సీనియర్ క్రీడాకారులు రాజశేఖర్, నాగరాజు, వినోద్, క్రాంతి, సాయి, నాగరాజు, చక్రి, క్రీడా ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు హర్షం వ్యక్తం చేసి వివేక్ సిద్ధార్థకు అభినందనలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్2,ప్రభాతవార్త:



సీజన్‌లో వచ్చే వాదులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆశాలకు వివరించారు. మంగళవారం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఆశాడేలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు మహబూబాబాద్ అర్బన్‌లో 31డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చాయని దానికి అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఆ ప్రాంతంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయించామని, ఆయిల్‌బాల్స్ వేయించడం, బ్లీచింగ్ చల్లించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టల్‌ను సందర్శించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. జ్వర బాధితులను నమోదు చేసుకొని ప్రతి నెల రిపోర్టును ఆఫీస్‌కు అందజేయాలని, మెడికల్ క్యాంపుల నిర్వహణకు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. క్షయ రహిత సమాజాన్ని నిర్మించాలని, మహిళా రేషియో తక్కువగా ఉన్నందున మహిళా రేషియోను పెంచాలని అలాగే పురుషులతో సమానంగా స్త్రీలను చూడాలని మహిళా సాధికారతను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, పిడి ఎంఓ నర్మద, ఝాన్సీ, ఎంఎల్‌హెచ్‌పి దీపిక, గోపిచంద్, తోట శ్రీనివాస్, పుష్పలీల, శ్రీనివాస్, మహేశ్వరి, అరుణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహా అన్నదానం

చిన్నగూడూరు,సెప్టెంబర్2,ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని రావిచెట్టు బజారులో ప్రతిష్టించిన గణపతి విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ బాధ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహాఅన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలి.

**మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి.**


**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,**

**పేరూరు పి. హెచ్. సి. ఆకస్మిక తనిఖీ చేసిన ...**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యటన. ..**

ప్రభాత వార్త వాజేడు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయి, ఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో క్యాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని, ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇల్లు రానివారు అధైర్య పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్లను మంజూరు చేయబడునని అన్నారు. అనంతరం చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కట్టెల పొయ్యి మీద వంట చేయవద్దని గ్యాస్ పొయ్యి నీ వినియోగించాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలను తదితర సామాగ్రిని పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించుకొని పరిశుభ్రంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఏ ఒక్క వైద్య ఉద్యోగి నిర్లక్ష్యం వహించకూడదని లేనియెడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన ప్రణాళికల షెడ్యూల్ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ప్రణాళికల ప్రకారము కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతుందని నిరంతరం పర్యవేక్షించాలని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన కావించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి మందు బిల్లలను ఇచ్చి, రెండు రోజులైనా కూడా జ్వరము తగ్గకుండాట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర మందులతో పాటు ఇతర ఔషధాలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను రూములను సందర్శించి రిజిస్టర్ లను రికార్డులను తనిఖీ చేశారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యులనీతో వైద్య సేవలు అందించడంలో ఒత్తిడిని తగ్గించడానికి, ఒక మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి ఓ శ్రీకాంత్, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహీల్, ఆర్ ఐ కుమార స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల కృష్ణ, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.






## యూరియా కోసం రైతుల కష్టాలు

**పంపిణీలో తోపులాటలు**

నర్సింహులపేట, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. గత వారం రోజులుగా యూరియా కొరత కారణంగా రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం నర్సింహులపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద తెల్లవారుజామునుండే రైతులు వందలాదిగా



వరుసలో నిలుచున్నారు. పిఏసిఎస్ కు 440 బస్తాలు యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. టోకెన్లు ఇచ్చి అందరికీ యూరియా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం ఇచ్చిన కూపన్లను రైతు వేదిక కార్యాలయం వద్ద రైతులకు ఇస్తుండగా ఒక్కసారిగా ఎగబడడంతో పోలీస్ సిబ్బంది అవస్థలు పడ్డారు. ఒకానొక దశలో తోపులాట కూడా జరిగింది. స్థానిక ఎస్సై మాలోత్ సురేష్, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మైక్ లో రైతుల పేర్లు చదువుతూ టోకెన్లను పంపిణీ చేశారు. మరుసటి రోజు ఇచ్చిన టోకెన్లకు యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అటు పోలీసులు ఇటు వ్యవసాయ శాఖ అధికారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి తిండి తిప్పలు లేకుండా రైతులను వరుసలో ఉంచడానికి నానా అవస్థలు పడుతున్నారు. పూర్తిస్థాయిలో యూరియా పంపిణీలోనే డ్యూటీలు చేయాల్సిన అవసరం ఏర్పడింది.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పసర ఎస్సై.

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో మంగళవారం నాడు సాగంటి సాగర్ మోనిక దంపతుల ఆధ్వర్యంలో, గణేష్ మండపం వద్ద, ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పసర ఎస్ ఐ కమలాకర్, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు, అనంతరం మాట్లాడుతూ ఎస్. ఐ. అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేసిన, సాగర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి గొప్ప గొప్ప కార్యాలు చేపట్టాలని, అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్ప కార్యమని కొనియాడారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, ఎస్.ఐని శాలువాతో ఘనంగా సత్కరించారు, కమిటీ సభ్యులకు తగు సూచనలు జారీ చేస్తూ, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, గ్రామస్తులందరూ, కలిసిమెలిసి సంతోషంగా గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని తెలిపారు, గ్రామస్తులందరూ, ఒకచోట, గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని, తెలిపారు, అన్నదాన కార్యక్రమంలో, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

ఇనుగుర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 2

సంక్షేమ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ నాయకులు బైరు అశోక్ గౌడ్ కొనియాడారు మండలంలోని చిన్ననాగారం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరు వెంకటయ్య, బైరు శ్రీనివాస్, దాసరి ప్రకాష్, కొయ్యడి యాకాంతం, గుండ్ల నర్సయ్య, వైదుగుల చిన్న కుమార్ రెడ్డి, చెడు పాక యాకయ్య, బైరు వేణు, బత్తిని రాములు, గుర్రం వెంకన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## గ్రామాల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలి : సిపిఎం

నెల్లికుదురు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని గ్రామాలపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణ పరిష్కారం చూపాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్




కార్యాలయంలో వినతిపత్రం అందచేసినట్లు సిపిఎం మండల కార్యదర్శి ఇనవల్లి సైదులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... గ్రామాల్లోని రోడ్లు గుంతలు, గుంతలు పడటంతో రోడ్డు గుంతల్లో నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి విషజ్వరాలకు కారణం అయ్యే ప్రమాదం ఉందని తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లి గ్రామాల్లో పారిశుద్ధ్యంతోపాటు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకపోతే గ్రామాల్లో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబుగౌడ్, పి పుల్లయ్య, వెంకన్న, బండ వెంకన్న, మహేందర్, జి సైదులు, వెంకటయ్య, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట సెప్టెంబర్ 2 ప్రభాత వార్త

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐ ఎఫ్ టి యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి సాజన్ పాషా అన్నారు మంగళవారం మండలంలోని




పడమటి గూడెం గ్రామంలో సెప్టెంబర్ 7న చలో హైదరాబాద్ సదస్సును విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సురేష్ దేవతమ్మ వెంకన్న గణేష్ స్వరూప ఉపేంద్ర పాల్గొన్నారు



# యూరియా కోసం తగ్గని రైతుల రద్దీ

## మండలంలో 1554 బస్తాల పంపిణి

## యూరియా లేకున్నా టోకన్ల కోసం ఆరాటం

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

యూరియా కోసం వస్తున్న రైతులతో గూడూరు మండల కేంద్రం జాతర ప్రాంతాన్ని తలపిస్తున్నది. కొత్తగా టోకన్ల కోసం వచ్చిన రైతులు, అప్పటికే టోకన్లు తీసుకొని యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులతో పట్టణ ప్రధాన వీధులన్నీ బిజీబిజీగా మారుతున్నాయి. గత నెల రోజులుగా స్థానిక పిఏసిఎస్ ద్వారానే యూరియా పంపిణి జరుగుతుండడంతో ప్రతి నిత్యం మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులందరు యూరియా వస్తుందన్న ఆశతో వచ్చి రాత్రి పగలనకుండా పడిగాపులు పడుతున్నారు. యూరియా అందుబాటులో ఉన్నప్పుడు పంపిణి చేస్తున్న అధికారులు స్టాక్ లేనప్పుడు రైతులకు టోకెన్లు జారీ చేసి సంతృప్తి పరుస్తున్నారు. ప్రతి వంద మంది రైతులకు ఒక బ్యాచ్‌గా తయారు చేసి ఇప్పటి వరకు 32 బ్యాచ్‌లకు టోకన్లు జారీ చేసినట్లు సమాచారం. కాగా సోమవారం రాత్రి పిఏసిఎస్‌కు 444 బస్తాల యూరియా దిగినట్లు తెలుసుకున్న రైతులు తెల్లవారే సరికే పిఏసిఎస్‌కు చేరుకున్నారు. అందులో గతంలో టోకెన్లు తీసుకున్న రైతులకే ప్రాధాన్యతా క్రమంలో యూరియా అందించేందుకు నిర్ణయించి వారి పేర్లతో కూడి జాబితాలు తయారు చేసేందుకు హైస్కూల్ ప్రాంగణంలో కొంతమందిని, అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో కొంతమందిని ఉంచి టోకెన్లు పరిశీలించారు. వీరు ఇక్కడ ఇలా ఉండగానే ఇదే సమయంలో పిఏసిఎస్‌కు చేరుకున్న వందలాది మంది రైతులు యూరియా కావాలంటూ క్యూలైన్ కట్టారు. అయితే సరిపడ యూరియా లేకపోవడంతో వారికి కూడా టోకన్లు అందజేసే ప్రక్రియ చేపట్టారు. కాగా ఈ తంతు వేకువజాము నుండి ఉదయం 11 గంటల వరకు కూడా కొనసాగుతునే ఉండగా పిఏసిఎస్ ప్రాంగణం రైతులతో కిటకిటలాడిపోయింది. జరుగుతున్న ఆలస్యం కారణంగా మరోవైపు యూరియా కోసం నిరీక్షించే వారు అసహనానికి లోనయ్యే పరిస్థితి ఏర్పడడంతో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ నాగభవానీల పర్యవేక్షణలో పోలీసులు పిఏసిఎస్ ప్రాంగణంలో ఉన్న రైతులను వేరే చోటికి తరలించి యూరియా కోసం హైస్కూల్, అటవీ కార్యాలయంలో ఎదురుచూస్తున్న రైతులను పిఏసిఎస్‌కు తరలించి యూరియా పంపిణి చేసారు. ఇదిలా ఉండగా స్థానిక ఓ ప్రైవేటు డీలర్‌కు సోమవారం కేటాయించిన 444 యూరియా బస్తాలలో ఆరోజే టోకెన్లు జారీ చేసినవారికి కొద్దిమందికే మంగళవారం యూరియా అందించి మిగతా స్టాక్ నేరుగా రైతులకు వారు కోరినంత ఇచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా పిఏసిఎస్ పరిధిలో నిర్వహిస్తున్న మండలంలోని అప్పరాజుపల్లి గిడ్డంగికి కూడా సోమవారమే 666 బస్తాల యూరియా దిగుమతి కాగా మంగళవారం వాటిని ఇంతకుముందే టోకెన్లు తీసుకొని ఉన్న రైతులకు పంపిణి చేసారు. ఇక్కడ సోమవారం రాత్రి నుండే రైతులు పెద్ద సంఖ్యలో పిఏసిఎస్ గిడ్డంగి





వద్ద వేచి ఉండడం గమనార్హం.




## అలరించిన దీపోత్సవ వేడుక

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గూడూరులోని ఆదర్శగణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవ



వేడుక భక్తులను విశేషంగా అలరించింది. ఉత్సవాలు ప్రారంభించిన రోజు నుండి ఇక్కడ ప్రతి నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి నిర్వహించిన ఈ దీపోత్సవ వేడుక ప్రత్యేకతను సంతరించుకుంది. మహిళా భక్తులు మండపం వద్ద దీపాలను అందంగా అమర్చి పూజల్లో పాల్గొన్నారు. పురోహితుడు నరేష్‌శాస్త్రి పూజలు నిర్వహించారు.

## యూరియా ఇవ్వకుండా ఇబ్బంది

*కొత్తగూడ, సెప్టెంబర్ 2, ప్రభాత వా*

మ్తండలంలో ని పోగుళ్లపల్లి పిఏసిఎస్ లో సభ్యత్వం ఉన్న ఆదివాసీ గిరిజన రైతులకు యూరియా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తన్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజన రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిగా ఏజెన్సీ మండలం అయిన ఏజెన్సీ చట్టాలు అమలులో ఉంటాయని,చట్టాలకు లోబడి మాత్రమే సొసైటీ లో రైతులకు సభ్యత్వం ఉంటుందని, ఏజెన్సీలో ఉండే రైతులు ఎక్కువగా మొక్క జొన్న పంట పై ఆధార పడి ఉండి సంవత్సర కాలం లో ఒకే పంట అందిస్తారన్నారు. ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని పక్కన పెట్టి రైతులకు సరిపడా యూరియా అందించాలని, గత కొన్ని రోజులుగా సమయానికి యూరియా దొరకక సొసైటీ వద్ద రైతులు, మహిళలు, వృద్దులు యూరియా కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మండలానికి సరిపడ యూరియాని అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 5న రేషన్ డీలర్ల బంద్

*కొత్తగూడ సెప్టెంబర్ 02 ప్రభాత వా*

ఐదు నెలల కమీషన్ డబ్బులు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఈనెల 5న బంద్ కు పిలుపునిచ్చిందని జీ సీ సీ డీలర్ కొత్తగూడ అధ్యక్షులు సిద్ధబోయిన లక్ష్మీ మ్నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా డీలర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరోవైపు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం గౌరవ వేతనం రూ.5 వేలు, కమీషన్ రూ.300 పెంచాలని డీలర్లు డిమాండ్ చేస్తున్నా మని అన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత నెల 27న వినాయకచవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తుండగా రెండవ రోజు నుండే పలుచోట్ల అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం రాత్రి స్థానిక శివాలయంలో నిర్వహిస్తున్న బాలగణపతి ఉత్సవాల మండపం వద్ద శివశక్తి నూన్సావత్ చిట్టి ఆధ్వర్యంలో మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టగా మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, సమ్మక్క, ఆలయ కమిటీ ప్రతినిధులు పెసరి శివ, గాదె సాగర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భగత్‌సింగ్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల మండపం వద్ద ఏపూరు సుభాష్‌కుమార్‌రెడ్డి సహకారంతో అక్కడ కూడా మహాఅన్నప్రసాద కార్యక్రమం నిర్వహించగా సిఐ సూర్యప్రకాష్, డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలతో పాటు చంటి స్వామి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. ఇక పట్టణంలోని సింధూర్‌మార్గ్‌లో నిర్వహిస్తున్న ఆదర్శగణపతి ఉత్సవాల వద్ద స్థానిక వ్యాపారి వల్లెపు శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నప్రసాద వితరణ చేపట్టగా పురోహితుడు నరేష్‌శాస్త్రి, హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఏచూరి మరణం భారతదేశ ప్రజలకు తీరని లోటుసీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమించాలి.

### ప్రథమ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

సీతారాం ఏచూరి మరణం, భారతదేశ ప్రజలకు తీరని లోటని, ఏచూరి స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ కార్యదర్శి సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, లుసీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ, సీతారాం ఏచూరి ఉన్నత విద్యావంతుడని అన్నారు.మార్క్సిజన్ని అవపోసన పట్టిన మహామేధావి అని కొనియాడారు. భారతదేశంలో యూపీఏ గవర్నమెంట్ లో దేశ ప్రజల సంక్షేమం కోసం ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం,అటవీ హక్కుల చట్టం,రూపకల్పనలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగ ద్వారా సంక్రమించిన హక్కుల కోసం పార్లమెంట్లో గలమెత్తిన ఉత్తమ పార్లమెంటేరియన్ అని అన్నారు.ప్రజలందరి జీవితాల్లో వెలుగు నింపాలని కలలు కన్నారని తెలిపారు. ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం కోసం అనేక పోరాటాలు రూపకల్పన చేసిన సైద్ధాంతిక వేత్త అని పేర్కొన్నారు. ఈ దేశంలో సమ సమాజం కోసం ఆయన తన చివరి చమరాంకం వరకు పోరాడారని అన్నారు. అలాంటి మహా నాయకుడిని ఆదర్శంగా తీసుకొని నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు పదును పెట్టాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.భవిష్యత్తులో పోరాటాల ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకోసం కార్యకర్తలందరూ రానున్న స్థానిక ఎన్నికల్లో రాజకీయ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పసర సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొంది రాజేష్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. గ్రామంలో సిపిఎం పార్టీ చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని అదేవిధంగా గత గ్రామపంచాయతీ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటరెడ్డి ,చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, తీగల ఆగిరెడ్డి మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, శాఖా కార్యదర్శులు అంబాల మురళి ,పురుషోత్తం రెడ్డి,పల్లపు రాజు, గొర్ల శీను, అశోక్ గజ్జి నరసయ్య, డాక్టర్ ఐలయ్య, బ్రహ్మాచారి,రమేష్, కవిత,సువర్ణ, రాజేశ్వరి,సమ్మక్క,సరళ, రమాదేవి, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- వసతుల కల్పనకు కృషిచేస్తా**

**- సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిటీస్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రివర్యులు ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మెడికల్ కాలేజీ, నర్సింగ్‌కాలేజ్ నిర్మాణ పనులతో పాటు నిర్వహణలపై చర్చించారు. పీహెచ్‌సీల, సీహెచ్‌సీ, సీఎంసీల పనితీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కాలేజ్ విద్యార్థులకోసం నిర్మిస్తున్న హాస్టళ్ల నిర్మాణ పనులపై, సీజనల్ వ్యాధుల



కట్టడిపై చర్చించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలనీ మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం చేయకూడదని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు. ఈ సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డీఎంఅండ్ హెచ్ఓ కె.మల్లికార్జున్, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగరాణి, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.





# తాడిచర్లలో తారాస్థాయికి యూరియా కష్టాలు..

**ఉదయం నుంచే రైతుల పడిగాపులు ..**

**ఆఖరికి నిరాశతో వెనుదిరిగిన అన్నదాతలు**

*మల్హర్ రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మంగళవారం యూరియా కోసం వచ్చిన రైతులతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మండలానికి గత వారం రోజుల నుండి యూరియా రాకపోవడంతో మంగళవారం యూరియా వస్తుంది అన్న సమాచారంతో ఒక్కసారిగా వివిధ గ్రామాల రైతులు సంఘం గోదాం ఆవరణలోకి





చేరుకున్నారు. 444 బస్తాలతో యూరియా లారీ చేరుకోగా బస్తాలకు రెట్టింపు సంఖ్యలో రైతులు చేరుకోవడంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి నెలకొంది. దీనితో సంఘటన స్థలానికి చేరుకున్న కొయ్యూరు పోలీసులు రైతులను సముదాయించే ప్రయత్నం చేసిన కానీ పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో సొసైటీ సిబ్బంది ముందుగా రైతులకు టోకెన్లు జారీ జారీ చేసి తదుపరి యూరియా బస్తాలను పంపిణీ చేశారు. అయితే దాదాపు 150 మంది రైతుల వద్ద టోకెన్లు ఉండగానే గోదాములో యూరియా బస్తాలు అయిపోవడం గమనార్హం. ఇది ఇలా ఉండగా మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలోని ఓ ప్రైవేటు ఎరువుల దుకాణానికి యూరియా బస్తాలు రావడంతో అక్కడ అదే పరిస్థితి నెలకొంది.

# కవిత సస్పెన్షన్‌పై స్పందించిన ఎమ్మెల్యే పల్లా..

**- బాధ్యతారహితంగా మాట్లాడడం వల్లే చర్య**

**- పార్టీలో అందరూ సమానమే..**

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కాంగ్రెస్‌పార్టీ ఉచ్చులోపడి పార్టీ సీనియర్ నాయకులపైన బాధ్యతారహితంగా మాట్లాడిన కల్వకుంట్ల కవితను పార్టీ మనోభావాలు దెబ్బతినకుండా ఉండాలని సస్పెండ్ చేస్తూ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం





జనగామలో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఎమ్మెల్సీగా ఉన్న కల్వకుంట్ల కవిత కాంగ్రెస్‌పార్టీ ఉచ్చులో పడి బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ సీనియర్ నాయకులపైన అనవసరమైన బాధ్యతా రాహిత్యంగా మాట్లాడడంవల్ల పార్టీలోని నాయకులు గానీ కార్యకర్తలతోపాటు ప్రజలు ఆందోళన చెందారన్నారు. అరవైలక్షల మంది సభ్యులు కలిగిన పార్టీలో కవితకి ఎంత హక్కు ఉందో ప్రతీ కార్యకర్తకు కూడా అంతే హక్కు ఉందని, పార్టీకి అందరూ సమానమేనని, ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా ఉండాలనే కల్వకుంట్ల కవితను అధిష్టానం సస్పెండ్ చేస్తూ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. పార్టీ ముందు కూతురైనా దగ్గరి బంధువైనా ఎవరైనా అందరూ సమానులేనని, దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలలో, కుటుంబాలలో చిచ్చుపెట్టడం కాంగ్రెస్‌పార్టీకి వెన్నతోపెట్టిన విద్య అని విమర్శించారు. దురదృష్టవశాత్తు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్‌పార్టీ దుశ్చర్యలకు లోనయ్యారని ఆయన తెలిపారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

*నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా టిపిసిసి సభ్యులు సభ్యులు పెండెం రామానంద్ ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. జనహృదయనేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ గారి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట పట్టణ మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,నర్సంపేట మండలం అధ్యక్షులు కత్తి కిరణ్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ దక్క శ్రీను,నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ,నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, గజ్జి రాజు, లక్కాసు రమేష్, నాగెల్లి సారంగం, పొన్నం నరసింహారెడ్డి, కొప్పు అశోక్, బాణాల శ్రీను, మెరుగు కిరణ్, మహిళ నాయకురాలు హసీనా, గాజుల రమేష్, గందు గిరి, బిట్ల మనోహర్, పాతార బోయిన చంద్ర మొగిలి, మేడం కుమార్, ఎండి సర్వర్, దేశీ సాయి పటేల్, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు,పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఎప్పటికి మరిచిపోలేమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బ్లాకక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దిన్, భూక్య భాస్కర్, ఈర్యానాయక్, భూక్య మోహన్‌నాయక్, చెవ్వ వెంకన్న, యూత్ అధ్యక్షుడు హరీష్, మెంతుల రమేష్, కుండే కుమారస్వామి, తోట రాము, వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# పాముకాటు బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలో పాముకాటు బాధితున్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మండల మల్లయ్య అనే రైతు ఇటీవలే పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధితున్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్యరెడ్డి, తూటి శ్రీనివాస్, కుండె మల్లయ్య, ఎండి. రఫి, కుసుమ నరేందర్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, సాదు నర్సింగరావు, మనోజ్‌కుమార్, మూడు రమేష్, మాదాసు కుమారస్వామి, కందకట్ల సాంబయ్య, గొడిశాల సురేందర్ పాల్గొన్నారు.

